జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 15 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్న

# జనసేనాని



- వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు
- ఇప్పటి వరకూ ఒక లెక్క, ఈ నాలుగేళ్లు మరొక లెక్క, జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు
- ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖకే పరిమితమవుతూ దానిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు.
- కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కల్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు.
- కూటమి పార్టీల్లో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం

**విజయవాడ**

జనసేన పార్టీ అధినేత ఇక వేగం పెంచుతున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటి వరకూ ఒక లెక్క. ఈ నాలుగేళ్లు మరొక లెక్క. జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు వస్తాయి. మరోసారి అధికారంలోకి రావాలన్న కసితో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖకే పరిమితమవుతూ దానిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. పెద్దగా పార్టీని కూడా పట్టించుకోలేదు. అదే సమయంలో కాపు సామాజికవర్గానికి కూడా తాను ఎటువంటి ప్రయోజనం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయలేదు. కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కల్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు. తొలిసారి మంత్రిగా బాధ్యతలను చేపట్టడం అందులో ఫెయిల్ కాకూడదన్న భావనతోనే పవన్ జనానికి, క్యాడర్ కు దూరంగా ఉన్నారంటున్నారు. ఇక హనీమూన్ పీరియడ్ ముగియడంతో పాటు పవన్ పనితీరుపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జనసేన నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తాము అప్పుల పాలయ్యామని, తమకు కనీసం పదవులు కూడా దక్కడం లేదని, కనీసం తమకు కూటమి పార్టీల్లో గౌరవం కూడా సరిగా దక్కడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. అందుకే పవన్ కల్యాణ్ పై గతంలో విమర్శలు చేస్తే వెంటనే సోషల్ మీడియా ద్వారానో, మీడియా సమావేశాలు పెట్టి ఖండించే వారు. కానీ గత కొద్ది రోజులుగా - మిగతా3లో



### పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలు

# టీడీపీ కైవసం

- ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థి ఘన విజయం
- పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో విపక్ష వైసీపీకి ఎదురుదెబ్బ
- పులివెందులలో 30 ఏండ్ల తర్వాత అధికార టీడీపీ జెండా ఎగురవేసింది.
- ఘర్షణలు, పోలీసుల పహారా మధ్య సాగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి ఘన విజయం
- జడ్పీటీసీ ఉపఎన్నిక.. పులివెందులలో వైసీపీ ఓటమి

## మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా

# ప్రయాణం చేయొచ్చు

- ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు
- ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలతో మాటామంతీ
- రేపటి నుంచే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
- విజయవాడలో ప్రారంభించనున్న సీఎం



**అమరావతి**

సూపర్ సిక్స్ పథకాల అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పరిపూర్ణం చేస్తోంది. ఈ క్రమంలో మరో సూపర్ సిక్స్ పథకం అమలుకు సిద్ధమైంది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం నుంచి విముక్తి కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో ఆగస్టు 15న ప్రారంభిస్తోంది. ఈ మేరకు శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ పిఎన్బిఎస్ లో కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ పథకంలోని మరో ముఖ్యమైన - మిగతా3లో



### పాక్ నేతలు, అధికారుల

# ప్రేలాపనలు!

- తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన భారత్..!
- ఎలాంటి దుస్సాహసానికి దిగినా హానికర పరిణామాలుంటాయి
- తప్పులు కప్పిపుచ్చుకునేందుకు, వైఫల్యాలను దాచేందుకు భారత్‌పై విషం చిమ్మడం పాకిస్తాన్‌కు అలవాటే
- పాకిస్తాన్ యుద్ధోన్మాద, ద్వేషపూరిత వ్యాఖ్యలు కొత్తవేం కాదు




### తొలగించిన 65 లక్షల

# ఓటర్ల జాబితాను బహిర్గతం చేయండి

- ఓటర్ల జాబితా సవరణపై మరోసారి సుప్రీంకోర్టు అసంతృప్తి
- ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి
- అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలి

## వైఎస్ జగన్ వ్యాఖ్యల్లో

# తప్పేముందీ?



- ఎన్నిక జరిగిన 12వ తేదీ ప్రజాస్వామ్యంలో ఒక బ్లాక్ డే గా మిగిలిపోతుంది
- ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించిన చంద్రబాబు చరిత్రలో దోషిగా నిలిచిపోతాడని అన్నారు.
- ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇంత అభద్రతాభావంతో ఉన్నాడు
- అందుకే ఇలా దిగజారిపోతాడని అనుకోలేదు
- శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం**

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో ఎన్నిక జరిగిన 12వ తేదీ ప్రజాస్వామ్యంలో ఒక బ్లాక్ డే గా మిగిలిపోతుందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అక్కడ జరిగింది పోలింగ్ కాదు, రిగ్గింగ్ - మిగతా3లో



# కిష్త్వార్‌లో క్లౌడ్ బరస్ట్..

- 33 మంది మృతి.. 220మంది గల్లంతు
- కిష్త్వార్ జిల్లాలోని చషోటీ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి
- రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. స్థానికులు ఏర్పాటు చేసుకున్న గుడారాలు ఎగిరిపోయాయి.

### జగన్‌ది నీతిమాలిన

# రాజకీయం..



- తెరవెనుక పొత్తులకు ఆయనే బ్రాండ్
- “ఈ దేశ పౌరుల కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం రాహుల్‌ది
- మోదీ, అమిత్‌షాతో జగన్‌దే హాట్ లైన్ టచ్
- చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్ టచ్ లేదని మేం నిరూపిస్తాం

# కిష్టవార్‌లో క్లౌడ్ బరస్ట్..

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లో స్వల్ప వ్యవధిలో కిష్టవార్, పహల్గాంలో రెండో చోట్ల జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఆకస్మికంగా ముంచెత్తిన వరదల కారణంగా గురువారం సాయంత్రం (ఐదుగంటల) సమయానికి 33 మంది మరణించారు. 220మంది గల్లంతయ్యారు. ఓవైపు క్లౌడ్ బరస్ట్ మరోవైపు కుండపోత వర్షంతో భారీ ఎత్తున ఆస్తినష్టం,ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం కిష్టవార్ జిల్లాలోని చషోటీ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి. రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. స్థానికులు ఏర్పాటు చేసుకున్న గుడారాలు ఎగిరిపోయాయి. కిష్టవార్‌లో క్లౌడ్ బరస్ట్ అయిన కాసేపటికే పహల్గాంలో క్లౌడ్ బరస్ట్ జరిగింది. పహల్గాంకు సమీపంలో మెరుపు వరదలు ముంచెత్తాయి. జల ప్రవాహం ధాటికి రోడ్లు కొట్టుకుపోయాయి. కిష్టవార్‌లో మెరుపు వరదలతో 220మంది గల్లంతయ్యారని అధికారులు చెబుతున్నారు. క్లౌడ్ బరస్ట్‌తో అప్రమత్తమైన రెస్క్యూబృందాలు వరదల్లో చిక్కుకున్న వందల మంది బాధితుల్ని రక్షించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడ్డ బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించాయి. చషోటీ ప్రాంతంలో ప్రతీ ఏడాది జూలై 25 నుండి సెప్టెంబర్ 5 వరకు మచైల్ మాతా యాత్ర ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ ఏడాది చండీ మాత ఉత్సవాల్లో పాల్గొనేందుకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. అయితే క్లౌడ్ బరస్ట్ కారణంగా మచైల్ మాతా ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు, స్థానికుల మరణాలు సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వరద సంభవించిన చషోటీ ప్రాంతం మచైల్ మాతా యాత్రకు ప్రారంభ ప్రాంతంతో పాటు కిష్టవార్‌లోని హిమాలయ మాతా



చండి మందిరానికి వెళ్లే మార్గంలో వాహన సదుపాయం ఉన్న చివరి గ్రామం కూడా. దీంతో క్లౌడ్ బరస్ట్ కారణంగా చషోటీ ప్రాంతంలో భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

### ప్రధాని మోదీ విచారం

జమ్మూ కశ్మీర్‌లోని కిష్టవార్ క్లౌడ్ బరస్ట్‌పై ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు.వరదల కారణంగా గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వారికి సాధ్యమైన ప్రతి సహాయం అందిస్తున్నట్లు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇప్పటికే ముంచెత్తిన వరద నుంచి గ్రామస్తులతో పాటు భక్తులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు కిష్టవార్ జిల్లా డిప్యూటీ కమిషనర్ పంకజ్ శర్మ తెలిపారు. వరదలపై జమ్మూకశ్మీర్ ఉదంపూర్ ఎంపీ, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అప్రమత్తమయ్యారు. క్లౌడ్ బరస్ట్ జరిగిన ప్రాంతంలోని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. సహాయకచర్యల్ని వేగవంతం చేయాలని అదేశాలు జారీ చేశారు.







## తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను బహిర్గతం చేయండి



**న్యూఢిల్లీ:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై మరోసారి సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘం ఏదైతే ఓటర్లను తొలగించామని చెప్పిందో.. ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలని పేర్కొంది ధర్మాసనం. ఈ అంశానికి సంబంధించి గురువారం(ఆగస్టు 14వ తేదీ) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. 22 లక్షల మందిని చనిపోయారన్న కారణంతో తొలగించడాన్ని సైతం ప్రశ్నించింది. బూత్ లెవెల్ స్థాయిలో దీనిని ఎందుకు బహిర్గతం చేయలేదని నిలదీసింది. పౌరుల హక్కు రాజకీయ పార్టీలపై ఆధారపడటం మాకు ఇష్టం లేదు’ అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ‘భారత ఎన్నికల కమిషన్ వాదనలను మేము పూర్తిగా విన్నాం. విచారణ సమయంలో, ఈ క్రింది దశలను అంగీకరించారు. 2025 జాబితాలో పేర్లు కనిపించినప్పటికీ, తాజాగా జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల జాబితాను జిల్లా స్థాయి వెబ్‌సైట్‌లలో ప్రదర్శించాలి’ అని సుప్రీంకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది. కాగా, బీహార్లో ఎన్నికల సంఘం హడావుడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణను ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. మరోవైపు ఈ జాబితా సవరణలోని లోపాలు ప్రతీ రోజూ బయటపెడుతూనే ఉన్నాయి. వీటిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయ. మరొకవైపు ఈసీ తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ, అనర్హులైన ఓటర్లను తొలగిస్తూ, ఓటర్ల జాబితాను శుద్ధి చేసేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు వివరణ ఇస్తూ వస్తోంది.. అయితే ప్రతిపక్షాలు ఈ ఓటర్లు జాబితా సవరణ ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. ఇంతలో లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మహారాష్ట్ర, కర్నాటకలలో ఓటర్ల జాబితాలో ఓట్ల చోరీని ఆధారాలతో సహా బయటపెట్టడంతో పాటు బీహార్ లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపైనా పలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికపై కసరత్తు



**న్యూఢిల్లీ :** దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సెప్టెంబర్ 9న ఓటింగ్ జరగనుండగా.. ఇందుకోసం అధికార పక్షం, విపక్షాలు తమ తమ అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. కాగా, త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెసేతర అభ్యర్థిని ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యమని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ వ్యతిరేక ఓట్లను తమవైపు మళ్లించుకోవచ్చనేది ప్లాన్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇంట్లో విందు ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, ఫరూఖ్ అబ్దుల్లా, ప్రతిపక్ష నేతల సమావేశం కూడా జరిగింది. టీఎంసీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సహా 14 మంది సీనియర్ ప్రతిపక్ష నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికపై చర్చ జరిగినట్లు సమాచారం.విపక్షాల అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు మార్గరెట్ అల్వా నామినేషన్‌ను ప్రస్తావించగా.. గురువారం నాటి సమావేశానికి హాజరైన ఓ సీనియర్ ప్రతిపక్ష నేత మాట్లాడుతూ.. గత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జరిగిన పొరపాటును పునరావృతం చేయలేం అన్నారు. పార్లమెంటులో రెండవ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్.. కాంగ్రెస్ అభ్యర్థి అల్వాకు మద్దతు ఇవ్వడానికి నిరాకరించిందని వ్యాఖ్యానించారు. ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం అభ్యర్థిని నిలబెట్టేందుకు టీఎంసీ విముఖత వ్యక్తం చేసిందని మరో నేత పేర్కొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాత్రం మీడియాతో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఇండియా కూటమి సమిష్టి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాహుల్ గాంధీ నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో ఇండియా కూటమి ఐక్యంగా ఎన్నికల్లో పోరాడాలని నేతలంతా అంగీకరించినట్లు సమాచారం. అయితే.. ఈ సమయంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఓడించడానికి ఎన్డీయే వద్ద తగినంతమంది ఎంపీలు ఉన్నారని వాదించారు. అయితే ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో సంఖ్యా బలంతో కాకుండా సైద్ధాంతిక ప్రాతిపదికన పోరాడవలసి ఉంటుంది.

## ఢిల్లీలో వర్షబీభత్సం..

### బైక్‌పై చెట్టు కూలడంతో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షం ముంచెత్తింది. ఇవాళ తెల్లవారుజామున కురిసిన ఎడతెరిపి లేని కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. ఈ వర్షబీభత్సానికి కల్కాజీ ప్రాంతంలో ఓ బైక్‌పై భారీ చెట్టు కూలిపోయింది ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. సమీపంలోని మరో వాహనం కూడా దెబ్బతిన్నది. కాగా, ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో గురువారం కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు రాజధానిలోని కీలక ప్రాంతాలు జలమయం కావడంతో అనేక అండర్‌పాస్‌లు నీటమునిగాయి. మరోవైపు ఢిల్లీకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. గత 24 గంటల్లో ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్‌లోని ప్రాథమిక వాతావరణకేంద్రంలో 13.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆయా నగర్‌లో 57.4మి.మీ, పాలెంలో 49.4 మి.మీ, లోధి రోడ్డులో 12 మి.మీ, ప్రగతి మైదాన్‌లో 9 మి.మీ, పూసాలో 5 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఐఎండీ (%×వీణ%) తెలిపింది. వర్షం కారణంగా ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 23.6 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గినట్లు ఐఎండీ తెలిపింది. ఇది సాధారణం కంటే 3.2 డిగ్రీలు తక్కువ. అదే సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది.

# మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయొచ్చు

-మొదటిపేజీ తరువాయి

పథకాన్ని అమల్లోకి తెచ్చినట్టు అవుతుంది. ఈ మేరకు రవాణ శాఖ, ఆర్టీసీ సిద్ధమైంది. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు ఇవ్వడానికి అవసరమైన సాఫ్ట్ వేర్ కూడా సిద్ధం చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు మహిళలకు ప్రభుత్వం కల్పించింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్ల మంది మహిళలు వినియోగించుకోవచ్చు. ఆర్టీసీ పరిధిలో మొత్తంగా 11,449 బస్సులు ఉంటే.. అందులో 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ ఉచిత ప్రయాణాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయి. ప్రభుత్వ అంచనా ప్రకారం మహిళలు వివిధ బస్సుల్లో వారానికి నాలుగు సార్లు సరాసరి ప్రయాణిస్తారు. ఇక ఉద్యోగాలు చేసే మహిళలైతే రోజు వారీ ప్రయాణిస్తారు. దీని నిమిత్తం నెలకు ఒక్కో మహిళకు సుమారుగా రూ.1000 నుంచి రూ.3000 వరకు ఖర్చు అవుతుంది. ముందుగా కేవలం సిటీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మాత్రమే స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనలు వచ్చినా.. బస్సులో ప్రయాణించే ప్రతి పేద, మధ్య తరగతి, సామాన్య మహిళకు ప్రయాణ ఖర్చు తగ్గించాలి, దూర ప్రయాణాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం సుమారుగా రూ. 1942 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఈ మొత్తం భరించడం కష్టమే అయినా.. మహిళలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్గించేలా ఉంటుందని ప్రభుత్వం ఈ పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన హామీని నెరవేర్చినట్టు అయింది. ప్రయాణికులు రాష్ట్ర వాసులు అయ్యుండాలి. ఓటర్ ఐడీ, ఆధార్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ సహా ఇలాంటివి కండక్టర్లకు చూపించి ఉచిత ప్రయాణం చెయ్యవచ్చు. నాన్‌స్టాప్‌లు, సూపర్ లగ్జరీలు, ఏసీ బస్సులు, ఘాట్ రూట్లలో తిరిగే సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పథకాలు, కార్యక్రమాలు అమలు చేసింది. ఎన్టీఆర్ హయాం నుంచి నేటి వరకు అనేక కార్యక్రమాలు మహిళావర్గం కోసం అమలు చేస్తున్నారు. 1983లో పార్టీ పెట్టిన తర్వాత మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు. 1986లో మహిళలకు ఆస్తిహక్కు తెచ్చారు. మహిళల కోసం పద్మావతీ మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్ హయాంలో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చారు. చంద్రబాబు హయాంలో ప్రతి కి.మీ.కు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీ.కు ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి 5 కి.మీ.కు ఒక హైస్కూల్, ప్రతి మండలానికో జూనియర్ కళాశాల, ప్రతి డివిజన్ కో ఇంజినీరింగ్ కాలేజి, ప్రతీ జిల్లాకో మెడికల్ కాలేజ్, వందలాది ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చి మహిళలకు విద్యను దగ్గర చేశారు. మహిళలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు - రివాల్వింగ్ ఫండ్ అందజేత వంటి కార్యక్రమాలతో ఆర్థికంగా వారిని నిలబెట్టారు. 1997లో బాలిక శిశు సంరక్షణ పథకం కింద పుట్టిన ఆడబిడ్డకు బ్యాంకులో రూ.5 వేలు డిపాజిట్ చేసి 12 ఏళ్లు వచ్చాక వడ్డీ సహా చెల్లింపు అనే కార్యక్రమాన్ని కూడా చంద్రబాబునాయుడు నాడు అమలు చేశారు. 8, 9, 10వ తరగతి విద్యార్థినిలకు ఉమ్మడి రాష్ట్రంలోనే ఉచిత సైకిళ్ల పథకం అమలు చేశారు. 2014 తరువాత కూడా ఆ పథకాన్ని అమలు చేశారు. తద్వారా గ్రామాల్లో ఆడబిడ్డలు స్కూళ్లకు వెళ్లడానికి సౌకర్యం కల్పించారు. 2014 తరువాత మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, ఆత్మగౌరవం కింద మరుగుదొడ్లు మంజూరు చేశారు. అన్న అమృత హస్తం కింద గర్భిణిలకు, బాలింతలకు పౌష్టికాహారం ఇచ్చే కార్యక్రమం కూడా నాడు ప్రారంభించిందే. నవజాత శిశువులకు బేబీ కిట్లు, తల్లీ బిడ్డా ఎక్స్ ప్రెస్, బాలామృతం వంటి పథకాలతో తల్లులకు అండగా నిలిచారు. పెళ్లి కానుక వంటి పథకాలతో పేదింటి ఆడబిడ్డల పెళ్లికి సహాయం చేశారు.



# వైఎస్ జగన్ వ్యాఖ్యల్లో తప్పేముందీ?

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించిన చంద్రబాబు చరిత్రలో దోషిగా నిలిచిపోతాడని అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇంత అభద్రతాభావంతో ఉన్నాడని, అందుకే ఇలా దిగజారిపోతాడని అనుకోలేదని అన్నారు. వ్యవస్థలను భ్రష్టుపట్టించేలా ప్రభుత్వం ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే.. ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన ఎన్నికలకు అర్థాన్నే చంద్రబాబు మార్చేశారు. ఎన్నికల అధికారులు, పోలీసులతో ప్రభుత్వం కుమ్మక్కై దొంగ ఓట్లతో గెలిచింది. ఎందుకు ఈ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇంత అభద్రతతో వ్యవహరించింది.? మాది మంచి పాలన అని చెప్పుకునే ప్రభుత్వం ఎందుకు ప్రజాతీర్పును కోరకుండా, వ్యవస్థలను భ్రష్టు పట్టించి, అడ్డదోవలో గెలుపొందేందుకు తెగించింది..? ఎన్నికలు అంటేనే నిష్పక్షపాతంగా ఉండాలి. స్థానిక ఎంపీని పోలీసులు ఉదయం నుంచే అదుపులోకి తీసుకుని ఆంక్షలు విధించారు. కానీ కూటమి ప్రభుత్వంలోని మంత్రి, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా తమతో వందల కార్యకర్తలను వెంట పెట్టుకుని సెగ్మెంట్‌లో తిరుగుతుంటే, వారికి పోలీసులు భద్రత కల్పించారు. ఓటు హక్కు కోసం పోలింగ్ కేంద్రాలకు వెళ్ళిన ఓటర్ల నుంచి స్లిప్‌లను లాక్కుని, పక్క నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు వేశారు. టీడీపీలో మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ వంటి పదవుల్లో ఉన్న నాయకులే దొంగ ఓటర్ల అవతారం ఎత్తితే, ఆ పక్కనే కలెక్టర్, డీఐజీ, డీఎస్పీ, సీఐ వంటి అధికారులు ఉండి వారితో ఓట్లు వేయించారు. పైగా ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయంటూ వారే ప్రకటించుకుంటున్నారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి బ్లాక్‌డే. రాబోయే రోజుల్లోనూ ఇలాంటి పరిణామాలు జరగాలని కోరుకోకూడదు. మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ ఖాతాలో పెట్టిన ఫోటోలోనే దొంగ ఓటరు చాలా స్పష్టంగా కనిపిస్తున్నారు. దీనినేమంటారు? కూటమి ప్రభుత్వానికి తమ పనితీరు మీదే నమ్మకం లేదు. తమ గెలుపు మీద అంతకంటే నమ్మకం లేదు. అందుకే దౌర్జన్యాన్ని, పోలీసులను నమ్ముకున్నారు. ఇటువంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదు. ఒక చిన్న మండల స్థాయి ఎన్నికలకు ఇంతగా దిగజారిపోవాలా? దీనివల్ల ప్రభుత్వంకు ఏమైనా ఇబ్బంది ఏర్పడుతుందా? వ్యవస్థలనే నష్టపరిచేలా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తీరు అత్యంత ప్రమాదకరం. ఈ పరిణామాలనే మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా ప్రశ్నించారు. ఇంత వయస్సు వచ్చిన సీఎం చంద్రబాబుకు బహుశా ఇవే చివరి ఎన్నికలు కూడా కావచ్చు, జనం మంచిగా చెప్పునే పనులు చేయాలే కానీ ఇలాంటి మచ్చ తెచ్చుకునేలా చేస్తారా అని ప్రశ్నిస్తే తెలుగుదేశం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. వైయస్ జగన్ గారు మాట్లాడిన దానిలో తప్పేముందీ? చంద్రబాబు చేసిన ఇటువంటి అప్రజాస్వామిక విధానాల వల్ల ఆయన చరిత్రలో మచ్చపడిన నేతగా నిలిచిపోతాడు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు కనీసం పోటీ చేసిన అభ్యర్థికి కూడా అవకాశం ఇవ్వరా? పక్క నియోజకవర్గంకు చెందిన టీడీపీ నాయకులను తీసుకువచ్చి, క్యూలైన్లలో నిలబెట్టి వారితో ఓట్లు వేయించారు. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టారు. వీరంతా దొంగ ఓటర్లు అని మేం చెబితే వారిపై చర్యలు ఏవీ? పులివెందుల్లో జరిగింది రిగ్గింగ్.



**డీఐజీ కోయ ప్రవీణ్ తీరు దారుణం:**

కోయ ప్రవీణ్ డీఐజీ స్థాయి అధికారిగా వ్యవహరించిన తీరు దారుణం. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన ఒక అధికారి ఏకపక్షంగా వ్యవహరించే తీరు ఇదేనా? కడప పార్లమెంట్ సభ్యుడిని ఉదయం నుంచి నిర్భందంలోకి తీసుకుంటారు. కూటమి ప్రభుత్వంలోని మంత్రిని మాత్రం పోలీస్ బందోబస్తే మధ్య సెగ్మెంట్‌లో విచ్చలవిడిగా తిరిగేందుకు అనుమతిస్తారు. ఇటువంటి వారి వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తుంది. సీఎం చంద్రబాబుకు ఇంత అభద్రతాభావం ఉందని అనుకోలేదు.

**మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ..**

పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి మాట్లాడిన ఎంపీ రాహూల్ గాంధీ దేశంలో జరిగిన ఓట్ల అక్రమాలపై మాట్లాడారు. దీనిలో ఏపీలోనూ ఇదే తరహాలో అక్రమాలు జరిగాయి. దానిపై కూడా ఆయన ఎందుకు ప్రస్తావించలేదని వైయస్ జగన్ ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందనే దానిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఏపీలో జరిగిన అక్రమాలపై మాట్లాడకపోవడం వెనుక ఉద్దేశాలను వైయస్ జగన్ ప్రశ్నించారు

# రంగంలోకి మంత్రుల కమిటీ సూచనలు కోరుతున్న బృందం

**గుంటూరు :** ఏపీ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, కొత్త జిల్లాల ఏర్పాటులో సమస్యలు ఉన్నాయంటూ.. వారి పరిష్కారం కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లా, మండలం, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈ కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఈ మంత్రివర్గ ఉప సంఘం తొలిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించాలని నిర్ణయించారు.ఏపీలో జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గ ఉప సంఘం కూడా ఏర్పాటు చేశారు. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో ఏడుగురు మంత్రులతో మంత్రుల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రుల కమిటీ ఈ విషయం మీద అధ్యయనం జరపనుంది. అనంతరం సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తారు. చంద్రబాబు ఆ నివేదికను పరిశీలించిన అనంతరం కేబినెట్ భేటీలో చర్చించి ఆపై నిర్ణయం తీసుకుంటారు. ఇంత ప్రక్రియ జరగాల్సి ఉంది. అయితే మంత్రుల కమిటీ సీఎం చంద్రబాబుకు ఎప్పుడు నివేదిక సమర్పిస్తారనే దానిపై క్లారిటీ వచ్చింది.గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు , సరిహద్దుల మార్పులపై ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలిసారిగా బుధవారం సమావేశమైంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్యల పరిష్కారంపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. అనగాని సత్యప్రసాద్‌తో పాటుగా మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ అంశాలపై చర్చించిన మంత్రులు.. సెప్టెంబర్ 15 నాటికి నివేదికను సీఎం చంద్రబాబుకు అందించాలని నిర్ణయించారు. మరోవైపు డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే నెల 15వ తేదీ నాటికి ముఖ్యమంత్రి చేతికి నివేదిక అందించనున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.ఇందులో భాగంగా ఆగస్ట్ 29, 30 తేదీల్లో మంత్రుల బృందం ఉమ్మడి జిల్లాలలో పర్యటించనుంది. మంత్రుల కమిటీ రెండు గ్రూపులుగా జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి వచ్చిన సూచనలు, వినతులను వీటితో కలిపి.. సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సీఎంకు అందజేస్తారు. మరోవైపు గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ప్రజలు తమ వినతులను జిల్లా కలెక్టర్లకు అందజేయవచ్చు. ఇందుకు సెప్టెంబర్ రెండో తేదీ ఆఖరు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. పేర్లు, సరిహద్దుల మార్పు అంశంతో పాటుగా కొత్త జిల్లాల ఏర్పాటు విషయాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు ప్రజలకు అందుబాటులో ఉండటం, పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వానికి ఆదాయం పెంచటం లక్ష్యంగా మంత్రుల కమిటీ సూచనలు ఉంటాయని అనగాని సత్యప్రసాద్ వివరించారు. మరోవైపు మంత్రుల కమిటీ సమావేశం సందర్భంగా 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై కేబినెట్ సబ్ కమిటీకి తమ వినతులను సమర్పించారు. గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. అలాగే బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని కొందరు, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని మరికొంతమంది కోరారు. ఇక శ్రీకాకుళం జిల్లా మురపాక నుంచి వచ్చిన కొంతమంది గ్రామస్థులు.. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు.

## పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలు టీడీపీ కైవసం

**అమరావతి :** ఏపీలో నిన్న జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలయ్యింది. వైసీపీకి కంచుకోటగా ఉన్న పులివెందుల , ఒంటిమిట్ట స్థానాలు టీడీపీ పరమయ్యాయి. గురువారం జరిగిన ఓట్ల లెక్కింపులో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణా రెడ్డి గెలుపొందారు. తొలి రౌండ్ ముగిసే సరికి ముద్దు కృష్ణారెడ్డికి 12,780 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి ఇరుగంరెడ్డి సుబ్బారెడ్డికి 6, 351 ఓట్లు పోలయ్యాయి. 6, 267 ఓట్ల మెజారిటీతో టీడీపీ గెలుపొందింది.

**పులివెందుల..**

పులివెందుల జడ్పీటీఎసీ ఉపఎన్నికలో విపక్ష వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. వైఎస్ఆర్ కుటుంబానికి కంచుకోటగా ఉంటూ వస్తున్న పులివెందులలో 30 ఏండ్ల తర్వాత అధికార టీడీపీ జెండా ఎగురవేసింది. ఘర్షణలు, పోలీసుల పహారా మధ్య సాగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి ఘన విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థిపై 6వేల 52 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. టీడీపీ అభ్యర్థి లతారెడ్డికి 6735 ఓట్లు రాగా, వైసీపీ క్యాండిడేట్ హేమంత్ రెడ్డికి 683 ఓట్లు వచ్చాయి. దీంతో 30 ఏండ్ల తర్వాత పులివెందుల జడ్పీటీసీ స్థానం టీడీపీ వశమైంది. 2016లో మినహా మిగిలిన ఐదుసార్లు వైఎస్ కుటుంబం నిలబెట్టిన అభ్యర్థులే ఏకగ్రీవం అయ్యారు. 2016లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరఫున నామినేషన్ వేసిన అభ్యర్థి.. అనతరం వైసీపీలో చేరారు. దీంతో బ్యాలెట్ పేపర్లలో సైకిల్ గుర్తు ఉండటంతో ఆ పార్టీకి 2500 ఓట్లు పోలయ్యాయి.

## జగన్‌ది నీతిమాలిన రాజకీయం

**విజయవాడ:** తెరవెనుక పొత్తులకు జగనే బ్రాండ్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. హాట్‌లైన్ అంటూ జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనలా బలప్రదర్శన యాత్రలు చేసి... జనాలపై కార్లు ఎక్కించడం రాహుల్‌కు తెలియదని ఎద్దేవా చేశారు. "ఈ దేశ పౌరుల కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం రాహుల్‌ది. మోదీ, అమిత్‌షాతో జగన్‌దే హాట్ లైన్ టచ్. చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్ టచ్ లేదని మేం నిరూపిస్తాం. జగన్‌కి దమ్ముంటే సవాల్‌ను స్వీకరించాలి. పచ్చ కామెర్లు సోకినోడి లెక్క ఉంది జగన్ తీరు. సొంత పార్టీ నేతలు తప్పుడు పనులు చేసి అరెస్ట్ అయితే పరామర్శకు జగన్ మాదిరిగా రాహుల్ వెళ్లడం లేదు. తెరవెనుక పొత్తులకు బ్రాండ్ జగనే. అందుకే అందరూ అలా ఉంటారని అనుకుంటున్నారు. జగన్‌దీ నీతి మాలిన రాజకీయం. మోదీకి వంగి వంగి దండాలు పెట్టారు. భాజపా తీసుకొచ్చిన అన్ని బిల్లులకు మద్దతిచ్చారు. మాణిక్యం ఠాగూర్ గురించి చాలా చులకనగా మాట్లాడి.. జగన్‌కు సభ్యత, సంస్కారం లేదని నిరూపించుకున్నారు. మాణిక్యం ఠాగూర్ అడిగిన సవాల్ పై మాత్రం చర్చ చేయలేదు. జగన్‌కి దమ్ములేదని అర్థమైంది. జగన్ మోదీకి హాట్‌లైన్‌లో ఉన్నాడు కాబట్టే దత్తపుత్రుడు అన్నాం. ఆయనకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలి. ఓటు చోరీపై పార్లమెంట్‌లో వివాదం జరుగుతుంటే నోరు మెదపరు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ పోరాటం చేస్తుంటే విమర్శలు చేస్తారా ? మోదీకి మద్దతు ఇస్తున్నట్లు మాట్లాడతారా ? మీదో పార్టీ...మీరొక నాయకుడు" అని షర్మిల మండిపడ్డారు.

## రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్న జనసేనాని

-మొదటిపేజీ తరువాయి

మాత్రం మౌనంగా ఉంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే నాలుగేళ్లలో పార్టీ బలోపేతం మాట దేవుడెరుగు? అసలు కే ఎసరు వస్తుందని భావించి పవన్ కల్యాణ్ ఇక నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశమవ్వడానికి నిర్ణయించుకున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో కూటమి పార్టీలో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. తద్వారా అక్కడి నేతల్లో జోష్ నింపడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నేతలకు కూడా పరోక్ష హెచ్చరికలు జారీ చేయవచ్చని భావిస్తున్నారు. దీంతోపాటు మరో ప్రతిపాదనను కూడా చంద్రబాబు నాయుడు ముందు పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని తెలిసింది. వరసగా అనేక నియోజకవర్గాల నుంచివస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి కూటమి పార్టీల అగ్రనేతల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని కూడా చంద్రబాబును కోరనున్నట్లు తెలిసింది. కనీసం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా జనసేన నేతలను కొందరు టీడీపీ నేతలు అడ్డుకుంటుండటంతో అటువంటి విషయాలను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ఆ నియోజకవర్గాల నేతలను పిలిపించి మాట్లాడాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. మొత్తం మీద పవన్ కల్యాణ్ తన రూటు మార్చి వెళ్లేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారట.

## విన్నపాలు వినవలె కైకలూరును కృష్ణాలో కలపండి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు జిల్లాలో ఉండటం వల్ల నీటి సమస్యలు వస్తున్నాయని, పాలన సరిగా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన మరోసారి తెరపైకి వచ్చింది.. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీని నియమించడంతో పలు డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్లు మార్పులు, సరిహద్దులు మార్పులు, రెవెన్యూ డివిజన్ల అంశాలు పరిశీలించాలని రిక్వెస్ట్‌లు వస్తున్నాయి. తాజాగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో కలవాలని ప్రజలు కోరుతున్నారు. ముదినేపల్లి మండలం గుడివాడకు దగ్గరగా ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు కృష్ణా జిల్లాలో కలపాలని మొదటి నుండి కోరుతున్నారు. మిగిలిన మూడు మండలాల ప్రజలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. రైతులు కూడా కృష్ణా జిల్లాలో కలపాలని అడుగుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ జిల్లాల విభజన చేస్తుండటంతో ప్రజల ఆశలు చిగురించాయి. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలిపితే తమకు మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యుడైన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అంతేకాకుండా, ఆయనకు రాతపూర్వకంగా లేఖ కూడా పంపించారు. ప్రజల కోరిక మేరకు, ఎమ్మెల్యే సిఫార్సు ఉండటంతో ప్రభుత్వం కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలుపుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. ప్రభుత్వం కచ్చితంగా కైకలూరు నియోజక వర్గాన్ని కృష్ణా జిల్లాలో విలీనం చేస్తుంది అన్నారు.కైకలూరు నియోజకవర్గాన్ని ఏలూరులో విలీనం చేయడంతో నీటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లాలో నీటి వనరులు ఉండగా, కైకలూరును ఏలూరులో కలపడం వల్ల నీటి కోసం ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. కృష్ణా నది నుండి కైకలూరులోని నాలుగు మండలాలకు నీరు రావాల్సి ఉంది. రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే నీరు అందుతుంది. కైకలూరు శివారు ప్రాంతం కావడంతో నీటి ఇబ్బందులు తప్పవని ప్రజలు అంటున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తాగడానికి నీరు కూడా దొరకదని భయపడుతున్నారు. ప్రస్తుతం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. కృష్ణా నది నుండి కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని కాల్వలకు నీరు రావాలని ఉంది.కైకలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాలన సరిగా జరగడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. అధికారులు ఇక్కడ పనిచేయడానికి ఇష్టపడటం లేదట. దీనికి కారణం ఏలూరు జిల్లాలో ఉండటం. బదిలీ అయితే కృష్ణా జిల్లాలోని కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తుందని అధికారులు భావిస్తున్నారట. దీంతో కైకలూరును కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి. ఈ విషయం కమిటీ దృష్టికి రాగా.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## సంపాదకీయం

# పేదరిక నిర్మూలన అసాధ్యమా !

వేద భూమి భారతం. ప్రపంచ మానవాళికి నాగరిక నేర్పిన దేశం భారతం. భిన్నత్వంలో ఏకత్వం సువిశాల భారతం. పురాణ ఇతిహాసాల పునాదులుగా నిర్మితమైంది భారతీయ జీవన తత్వం. అతి పెద్ద ప్రజాస్వామ్యానికి చిరునామా భారతం. 142 కోట్ల అత్యధిక జనాభా నా దేశ స్వంతం. శాంతి, సహనం,సౌభ్రాతృత్వం, సామరస్యాలకు నెలవు భారతం. సవాళ్లు ఎన్ని ఉన్నా స్థిరంగా నిలబడింది నా భరతమాత. ఆర్థిక ప్రగతి రథం పరుగులు పెడుతున్న వేళ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టను పెంచుకుంటున్నది నా మాతృభూమి. సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా ముందడు వేస్తున్న భారతాన్ని పేదరికం, నిరుద్యోగం, అధిక జనాభా, అసమానతలు, అవిద్య, అనారోగ్యం లాంటి పలు సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. గత 78 ఏండ్లుగా సుస్థిర అభివృద్ధిని సాధించినా నేటికీ ఆకలి చావులు, వైద్య ఆరోగ్య సమస్యలు, నిరక్షరాస్యత దేశానికి శాపంగా కొనసాగుతూనే ఉన్నాయి. అత్యధిక యువశక్తి కలిగిన భారతదేశం రేపటి ప్రపంచానికి దారి దీపంగా నిలవడానికి అవిరళ కృషి చేస్తున్నది. ప్రపంచ పేదరిక అధ్యయనాల ప్రకారం, ప్రతి నిమిషానికి 44 మంది భారతీయులు పేదరిక కోరల్లోంచి బయట పడుతున్నట్లు తేలింది. గత రెండు దశాబ్దాలుగా దేశం రుచి చూస్తున్న సాంకేతిక విప్లవం, ఆర్థికాభివృద్ధి వల్ల పేదరికం 56 శాతం నుంచి 28 శాతానికి దిగువన చేరడం హర్షణీయం. దారిద్ర్య రేఖకు దిగువన 5.3 శాతం జనాభా ఉండగా పేదరికం మాత్రం 21.9 శాతం కన్న తక్కువగా నమోదు అవుతున్నది. ఒక వ్యక్తి గౌరవంగా జీవించడానికి అవసరమైన కూడు, గూడు, గుడ్డ లేని ప్రజలను పేదలుగా పిలుస్తున్నాం. ప్రపంచ బ్యాంక్ వివరణ ప్రకారం, కనీస ఆర్థిక వనరులు, విద్య, గౌరవం, ఆరోగ్య భద్రత, సురక్షిత తాగునీరు, పరిసరాలు పరిశుభ్రత, ఉద్యోగ ఉపాధులు లాంటివి లేని వారిని పేదలుగా గుర్తించడం జరుగుతోంది. ఒక వ్యక్తి రోజుకు 3.00 అమెరికన్ డాలర్ల కన్న తక్కువ ఖర్చు చేసినపుడు వారిని అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు వర్గీకరించారు. పేదరికం పెరిగితే అవిద్య, అశుభ్రత, అనారోగ్యం, ఆర్థిక అసమానతలు, పోషకాహార లోపం, ఆకలి చావులు, గృహవసతిలో కొరత, నిరుద్యోగం, బాలకార్మిక వ్యవస్థ లాంటి అవస్థలు పెరుగుతాయి. అనగా పేదరికం అనేది సమాజాన్ని పట్టి పీడించే బహువ్యాధి లక్షణంగా అర్థం చేసుకోవాలి. నీతి ఆయోగ్ వివరణ ప్రకారం, పట్టణ ప్రాంతాల్లో తలసరి నెలసరి కనీస వ్యయం రూ 1,407/-, గ్రామీణంలో తలసరి నెలసరి వ్యయం రూ 972/- కన్న తక్కువగా ఉన్నట్లైతే వారిని పేదలుగా వర్గీకరించడం జరుగుతుంది. టెన్‌డూల్కర్ కమిటీ అధ్యయనం ప్రకారం, ప్రతి పౌరుడు దినసరి రూ62/- కన్న తక్కువ ఖర్చు చేస్తే పేదలుగా గుర్తించాలి. పేదరికానికి ప్రధాన కారణాలుగా అధిక జనాభా, వ్యవసాయ ఉత్పత్తి తగ్గడం, వనరుల వినియోగంలో లోపం, ధరలు పెరగడం, నిరుద్యోగం, యువతలో నైపుణ్యాల కొరత, శ్రమ దోపిడీ, కాలం చెల్లిన సంప్రదాయాలు, పారిశ్రామిక ప్రగతి మందగించడం, అవినీతి, లింగ అసమానతలు, సామాజిక అవాంతరాలు, నిరక్షరాస్యత, కులమత విభేదాలు, రాక్షస రాజకీయాలు, ఓటు బ్యాంకు పాలనలు లాంటి పలు అంశాలు దోహదపడుతున్నాయి. గరీబీ హటావో నినాదం కొనసాగుతూనే ఉన్నది. అవినీతి అక్రమాలు కోరలు చాస్తున్నాయి. రాజకీయాలు భ్రష్టు పట్టి పోయాయి. మానవ సంబంధాలు ధనం జపం చేసేతున్నాయి. న్యాయ దేవత కళ్లకు గంతలు కట్టబడి ఉన్నాయి. నీతి, న్యాయం అను మాటలు అసమర్థుల నినాదాలుగా పరిగణించబడుతూ ఎగతాళికి గురి అవుతున్నాయి. ప్రజాధనం అవినీతిపరుల జేబుల్లోకి ఏరులై పారుతోంది. పథకాలు ఎన్ని అమలు చేసినా ఫలితాలు పాతాళానికి పడిపోతున్నాయి. మనిషి మానవత్వాన్ని మరిచి రాక్షసత్వాన్ని నెత్తిన ఎత్తుకుంటున్నాడు. పేదరికానికి విరుగుడుగా రేపటి భవ్య భారత నిర్మాణానికి ఉచిత విద్య, అర్హతకు తగిన పని కల్పన, వైద్య ఆరోగ్య పసతుల కల్పన, గృహ వసతి, పరిసరాల పరిశుభ్రత, మౌలిక వనరుల కల్పన, పోషకాహార వినియోగం, లాభసాటి వ్యవసాయం, యువతకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య, స్థానిక సంస్థల బలోపేతం, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, ఉద్యోగుల జవాబుదారీతనం, అవినీతి లంచగొండితనాలకు తరిమి వేయడం లాంటి బహుముఖీన చర్యలను అమలు చేయడం జరిగితే భారత సరిహద్దులు దాటి పేదరికం తరుమబడుతుంది. అధిక యువ జనాభా భరతమాతకు మాత్రమే ప్రత్యేకం. మన యువత బాధ్యతగల నైపుణ్యతతో కూడి విద్యావంతులుగా ఎదిగి భరతమాత సేవలో పుణీతులు కావాలి, మనం ఎదుగుతూ, దేశం పురోగమించే విధంగా ప్రగతి రథ చక్రాలకు ఇంధనాలుగా మారాలి. 2047 నాటికి వికసిత భారత్‌గా ప్రపంచ దేశాల ముందు సగర్వంగా నిలబడాలి.

# నాటక రంగానికి జీవితం అంకితం చేసిన శేఖర్‌బాబు

పందిళ్ళ శేఖర్‌బాబు (ఆగస్టు 15, 1961 – ఏప్రిల్ 24, 2015) రంగస్థల (పౌరాణిక) నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు. ఆయన 1961, ఆగస్టు 15 వ తేదీన వరంగల్ జిల్లా, ధర్మసాగర్లో రాజయ్యశాస్త్రి, సుచేత దంపతులకు జన్మించారు. బాల్యమంతా ధర్మసాగరంలోనే గడించింది. హనుమకొండలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉద్యోగిగా చేరడం, కార్యనిర్వహణధికారిగా ఉన్నతస్థానం సాధించడం అన్ని వరంగల్ లోనే జరిగాయి. అంతటితో ఆగకుండా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ చదివి, ఆ తరువాత ఎల్.ఎల్.బి.చేశారు. పందిళ్ళ శేఖర్‌బాబు తన 12వ ఏట 1973లో ఆత్మహత్య సాంఘిక నాటికలో సన్యాసి రాజు పాత్రతో రంగ ప్రవేశం చేసారు. తొలి ప్రయత్నంలోనే బహుమతుల (ద్వితీయ ఉత్తమ నాటిక, ఉత్తమ నటుడు) ను అందుకున్నారు. నాటక ప్రవేశం సాంఘిక నాటిక ద్వారా జరిగినా ఈయనకు పేరు తెచ్చినవి మాత్రం పౌరాణికాలు. 1997వ సంవత్సరం మార్చి 1న ఈయన పౌరాణిక నాటక రంగంలోకి అడుగు పెట్టారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో, శ్రీకృష్ణ పాత్రలో ప్రేక్షకులను అలరించారు. రవీంద్రభారతి, తెలుగు విశ్వ విద్యాలయం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైద్రాబాద్), మహతి (తిరుపతి), హనుమంతరాయ గ్రంథాలయం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల కళావేదిక (విజయవాడ), శ్రీ వేంకటేశ్వర విజ్ఞానకేంద్రం (గుంటూరు) మొదలైన ప్రముఖ వేదికలపై, ఇతర ప్రాంతాల్లో దాదాపు 500 నాటక ప్రదర్శనల్లో నటించారు. శ్రీకృష్ణ రాయబారంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, దుర్యోధనుడిగా, శ్రీకృష్ణ తులాభారంలో శ్రీకృష్ణుడిగా, నారదుడిగా, శ్రీరామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడిగా, హరిశ్చంద్రలో హరిశ్చంద్రుడిగా, గయోపాఖ్యానంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, అక్రూరుడిగా, నారదుడిగా,లవకుశలో రాముడిగా,యయాతిలో యయాతిగా,చింతామణిలో బిల్వ మంగళుడిగా, భవానీ శంకరుడిగా, బభ్రువాహనలో అర్జునుడిగా, అన్నమయ్యగా నటించారు. 1998లో తెలుగు పద్యాన్ని బ్రతికించండి- పద్యనాటక మనుగడకు సహకరించండి అనే నినాదంతో 'తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్'ను స్థాపించారు. ఈ సంస్థ, ఒకవైపు ప్రసిద్ధమైన నాటకాలను ప్రదర్శిస్తూ, మరోకవైపు ఎంతో సమర్థవంతంగా నాటక పోటీలను నిర్వహిస్తూ వచ్చింది. రాష్ట్రంలోని ఎన్నో పట్టణాలలో ఎన్నో ప్రదర్శనల్ని దిగ్విజయంగా ప్రదర్శించి, ప్రేక్షకుల్ని పరవశింప జేసింది తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్. 2007లో 'శ్రీకృష్ణరాయబారం' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ పద్యపఠనం విభాగాలలో రెండు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2011లో 'యయాతి' నాటకానికి ద్వితీయ



ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటుడు, ఉత్తమ పాత్రోచిత నటుడు విభాగాలలో మూడు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2012లో యయాతి' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ సంగీతం విభాగాలలో రెండు గరుడ అవార్డులు, 'బభ్రువాహన' పద్య నాటికకు తృతీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటి, ఉత్తమ పాత్రోచితనటి విభాగాలలో మూడు గరుడ అవార్డులు లభించడంలో ఆయన కృషి ఎంతో ఉంది. నటులకు ప్రోత్సాహాన్నిచ్చి, వివిధ పరిషత్తులతోపాటు, ప్రముఖ వేదికలపై నాటకాల నిర్వాహణ, దర్శకత్వ బాధ్యతల నిర్వాహణ గావించారు. 2008 నుండి 'వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక' అధ్యక్షునిగా, ప్రతి యేటా క్రమంతప్పకుండా నాటిక పోటీలను నిర్వహించారు. 'రంగస్థల కళాకారుల క్రెడిట్ సొసైటీ'ని నిర్వహిస్తూ, తద్వారా వచ్చే లాభాలు, వడ్డీల నుండి 50 శాతం 'ఐక్యవేదిక'కు కేటాయించి, సంస్థకు ఆర్థికంగా పరిపుష్టం గావించారు.

న్యాయ నిర్ణేతగా ఆయన నిర్ణయం నిష్పాక్షికమైనది. రాగద్వేషాలకు తావీయకుండా, ప్రతిభకు పట్టంకట్టడంలో ఆయనది అందెవేసిన చేయి. అందుకే రాష్ట్రంలోని ఎన్నో పరిషత్తులు నాటక పోటీలకు గుణనిర్ణేతగా ఆయయను ఆహ్వానించి గౌరవిస్తున్నాయి. 2008లో రాజమండ్రి లో జరిగిన నంది నాటకోత్సవాలకు పౌరాణిక నాటక విభాగంలో ప్రాథమిక న్యాయ నిర్ణేతగా 2009, 2011 సంవత్సరంలో అభినయ పరిషత్ వారు నిర్వహించే హనుమ అవార్డుల పోటీల పౌరాణిక నాటక విభాగంలో న్యాయ నిర్ణేతగా, 2012లో రవీంద్రభారతిలో జరిగిన పి.ఎం.కె.ఎం. సాంఘీక నాటకపోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.శేఖర్ బాబు నిర్విరామ కృషికి, దీక్షాదక్షతలను గుర్తించిన అనేక సంస్థలు ఆయనకు నటశేఖర, పౌరాణిక నట సార్వభౌమ, పౌరాణిక విద్వన్మణి, మెగా సిటిజన్, శ్రీపాద నాటక కళాపరిషత్ వారి పురస్కారం, పద్యనాటక కళాధురీణ వంటి బిరుదులనిచ్చి సత్కారం చేశాయి. 2000 సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీ నుండి 11వ తేదీవరకు 7రోజుల పాటు వరుసగా ఒకే వేదికపై శ్రీకృష్ణ రాయబారం, లవకుశ, సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, చింతామణి, గయోపాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం నాటకాలను 'పద్య నాటక సప్తాహం' పేరిట, ఏడు రోజులు వరుసగా ప్రదర్శించి, ప్రధాన పాత్రలను ధరించారు. 2011లో మరలా 'పద్యనాటక సప్తకం ' నిర్వహించి స్వీయ దర్శకత్వంలో 7 నాటకాలను, వారానికొకటి చొప్పున ప్రదర్శించి, ప్రధాన పాత్రలు ధరించి, నిర్వాహణ వ్యయం 3 లక్షలు భరించారు. 2012లో తొలి తెలుగు సినీ రచయిత, 'పరబ్రహ్మ పరమేశ్వర' ప్రార్థనా గీత రచయిత చందాల కేశవదాసు 136వ జయంతి ఉత్సవం తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం (హైద్రాబాద్) లో నిర్వహించారు. 2010లో అజో-విభో ఫౌండేషన్ వారు వరంగల్ లో నిర్వహించిన, 'సాహితీమూర్తి పురస్కారం' డా. నల్లాన్ చక్రవర్తుల రఘునాథ చార్యులకు ప్రదానం చేసిన కార్యక్రమాన్ని కలిసి నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 24, 2015 న మరణించారు.

# క్యారక్టర్ ఆర్టిస్టుగా మారిన మిస్టర్

శ్రీహరి (ఆగస్టు 15, 1964 – అక్టోబరు 9, 2013) తెలుగు సినిమా నటుడు. ప్రతినాయకునిగా తెలుగు తెరకు పరిచయమై తరువాత నాయకుడిగా పదోన్నతి పొందిన నటుడు. శ్రీహరి మంచి వ్యక్తిత్వం కలిగిన నటుడు, సాయం కోసం తన దగ్గరకు వెళ్లిన వారికి లేదు అనకుండా సాయం చేసే గుణం కలిగిన మనిషి. శ్రీహరి తాత రఘుముద్రి అప్పలస్వామికి ఐదుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. శ్రీకాకుళం జిల్లా నుంచి కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామానికి వలస వచ్చారు. వీరిలో నాలుగవ కుమారుడు శ్రీహరి తండ్రి సత్యన్నారాయణ, తల్లి సత్యవతి. 1964 ఆగస్టు 15న జన్మించాడు. రోడ్డు పక్కన చిన్న పాక వేసుకొని సైకిలు షాపు, సోడాలు అమ్మి జీవనం సాగించారు. శ్రీహరికి శ్రీనివాసరావు, శ్రీధర్ అన్నదమ్ములు. శ్రీహరి ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణ జిల్లా విజయవాడ సమీపంలో జన్మించారు. 1977 లో యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీహరి ఏడవ తరగతి ఉత్తీర్ణుడు అయినాడు. ఆయన తల్లిదండ్రులు గుడివాడకు చెందినవారు కాగా, తరువాత గ్రామంలోని అరెకరం భూమిని అమ్ముకొని హైదరాబాదుకు మకాం మార్చారు. అలా ఆయన చిన్నతనంలోనే బాలానగర్లో స్థిరపడ్డారు. స్టంట్ ఫైటర్‌గా శ్రీహరి కెరీర్‌ను ప్రారంభించాడు. ఆయన జిమ్నాస్టిక్స్లో అథ్లెట్ కూడా. సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు రైల్వే ఆఫీసర్ వంటి ఉద్యోగాలు లభించాయి, కాని ఆయన నటనా వృత్తిని కొనసాగించ డానికి ఆసక్తి చూపినందున ఆయన ఆ ఆఫర్లను తిరస్కరించాడు. ఏటా యలమర్రు గంగానమ్మ జాతరకు శ్రీహరి తప్పనిసరిగా వెళ్ళేవాడు. యుక్తవయసు నుండే శారీరక ధారుఢ్యంపై ఎంతో ఆసక్తి కలిగి వుండేవాడు. ఉదయం చదువుకుంటూ, సాయంత్రం శోభన థియేటర్ ఎదురుగా ఉన్న అన్న శ్రీనివాసరావు షెడ్డులో మెకానిక్ గా పనిచేస్తూ ఖాళీ దొరికిన సమయంలో సినిమాలు శోభన థియేటర్ లో చూసేవాడు. హైదరాబాద్ లో నిర్వహించిన అనేక శారీరక ధారుఢ్య పోటీలలో పాల్గొని 'మిస్టర్ హైదరాబాద్'గా ఏడుసార్లు అవార్డును సొంతం చేసుకున్నాడు. విశ్వ విద్యాలయం తరపున రెండు సార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని, బహుమతులు గెలుచు కున్నాడు. ఏషియన్ గేమ్స్ లో భారతదేశం తరపున ఆడాలనే కోరిక ఉన్నా అది తీరలేదు. 1986లో సినిమాలోకి స్టంట్ మాస్టర్‌గా కెరీర్ మొదలు పెట్టిన శ్రీహరి, అంచెలంచెలుగా నటుడిగా ఎదిగారు. 1989లో తమిళ సినిమా మా పిళ్ళై, తెలుగు 'ధర్మక్షేత్రం' చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేసిన ఆయన విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా, నిర్మాతగా వివిధ



రకాలుగా రాణించాడు. పోలీస్ చిత్రంతో హీరోగా ఆయనకు మంచి పేరు లభించింది. హీరోగా చేసిన మొదటి చిత్రం 'పోలీస్' అయితే.. హీరోగా చేసిన చివరి చిత్రం 'పోలీస్ గేమ్' కావడం విశేషం. క్యారెక్టర్ ఆర్టిస్టుగా చివరి చిత్రం తుఫాన్. 28 చిత్రాల్లో హీరోగా నటించాడు. రియల్ స్టార్‌గా ఖ్యాతి గడించారు. ఆయన దాదాపు వంద చిత్రాల్లో నటించాడు. జిమ్నాస్టిక్స్‌లో రాష్ట్ర స్థాయి చాంపియన్ అయిన శ్రీహరి అథ్లెట్ కావాలను కున్నాడు. జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్‌లో పాల్గొనాల్సి ఉన్నా....సినిమాలపై మక్కువతో ఈ రంగంవైపు అడుగులు వేసాడు. దాసరి దర్శకత్వంలో వచ్చిన 'బ్రహ్మ నాయుడు'లో ఆయనకు తెలుగు సినిమాలో నటుడిగా అవకాశం దక్కింది. తాజ్ మహల్ చిత్రంలో పూర్తిస్థాయి విలన్ పాత్రలో కనిపించాడు. 2000వ సంవత్సరంలో వచ్చిన 'పోలీస్' చిత్రం ద్వారా హీరోగా పరిచయం అయ్యాడు. గణపతి, ఆయోధ్య రామయ్య, శ్రీశైలం, భద్రాచలం, హనుమంతు, విజయ రామరాజు చిత్రాల్లో హీరోగా నటించారు. హీరోగా చేస్తూనే క్యారెక్టర్ ఆర్టిస్టుగా నువ్వొస్తానంటే నేనొద్దంటానా, బృందావనం, ఢీ, కింగ్, మగధీర, తుఫాన్ చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చు కున్నాడు. పృధ్వీపుత్రుడు సినిమా ద్వారా వెండితెరకు పరిచయమైన శ్రీహరి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరోగా ఎన్నో సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించాడు. రామ్ చరణ్ హీరోగా నటించిన మగధీరలో షేర్ ఖాన్ పాత్రతో అందరినీ ఆకట్టుకున్న శ్రీహరి, ఇటీవల రామ్ చరణ్ హీరోగా నటించిన తుఫాన్, రఫ్ (2014) సినిమాల్లో నటించాడు.సినిమాల్లో "తెలంగాణ యాస"కు గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చిన నటుడు శ్రీహరి. ఢీ, కింగ్, డాన్ శీను, బృందావనం, తుఫాన్ వంటి చిత్రాలలో ఆయన పలికించిన సంభాషణలు తెలంగాణ యాసలో ఉన్న సౌందర్యాన్ని ఆవిష్క రించాయి. నిజ జీవితంలో హైదరాబాదీ తెలంగాణ యాసలో ఆయన సంభాషణ అందరినీ ఆకట్టుకునేలా సాగేది. శ్రీహరి 1991 లో డిస్కో శాంతిగా ప్రసిద్ధి చెందిన దక్షిణ భారత నటి శాంతిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె అక్షర. నాలుగు నెలలకే కుమార్తె అకాల మరణం చెందగా, తన కూతురు అక్షర పేరుతో ఫౌండేషన్ నెలకొల్పి, మేడ్చల్ పరిధిలోని నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని అక్కడి ప్రజలకు మినరల్ వాటర్ ను అందించడంతో పాటు గ్రామంలో అనేక మౌలిక సదుపాయాల సాధనకు కృషి చేశాడు. తమ గ్రామానికి చెందిన శ్రీహరి రాష్ట్ర స్థాయికి ఎదిగి గ్రామం పేరును నలుదిశలా చాటినందుకు గర్వంగా యలమర్రు గ్రామ ప్రముఖులు 1989 సంవత్సరంలో శ్రీహరిని హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ప్రభుదేవా దర్శకత్వంలో తెరకెక్కుతున్న "రాంబో రాజ్‌కుమార్" సినిమా షూటింగ్ నిమిత్తం ముంబై వెళ్లిన శ్రీహరి, అక్కడ తీవ్ర అస్వస్థతకు గురవడంతో వెంటనే లీలావతి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్టోబరు 9, 2013 న కాలేయ సంబంధ వ్యాధి వలన ముంబై లో కన్నుమూసాడు. 2005 లో నువ్వొస్తానంటే నేనొద్దంటానా చిత్రానికి ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారం అందు కున్నాడు. ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ సహాయ నటుడు అవార్డు (తెలుగు) – నువొస్తానంటే నేనొద్దంటానా (2005)బీ ఉత్తమ విలన్ గా నంది అవార్డు – తాజ్ మహల్ (1995)బీ నంది స్పెషల్ జ్యూరీ అవార్డు – శ్రీ రాములయ్య (1998)బీ నంది స్పెషల్ జ్యూరీ అవార్డు – పోలీస్ , రామ సక్కనోడు (1999)బీ నంది స్పెషల్ జ్యూరీ అవార్డు – విజయ రామరాజు (2000)బీ ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు – నువొస్తానంటే నేనొద్దంటానాకు (2005) లభించాయి.

# సిఆర్ఎస్ ఉద్యోగుల క్వార్టర్స్ లో నూతన రోడ్లు...






**సిఆర్ఎస్ ఉద్యోగుల క్వార్టర్స్ కు తెలుగంగ పైప్ లైన్ ఏర్పాటుకు కృషి..**
**సిఆర్ఎస్ తో తనకు ప్రత్యేక అనుబంధం ఉంది..**
**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

**ఆగస్ట్ 14 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రేణిగుంట సిఆర్ఎస్ కు తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఇక్కడ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు... రేణిగుంట సి ఆర్ ఎస్ నందు గురువారం జరిగిన స్వచ్ఛత అభయాన్ ముగింపు కార్యక్రమంలో తుడా చైర్మెన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు... ఈ సందర్భంగా సి ఆర్ ఎస్ ఆవరణలో దేవసహాయం, ఇతర ఉద్యోగులతో కలసి మొక్కలు నాటి పచ్చదనాన్ని ప్రోత్సహించారు. ముందుగా సి ఆర్ ఎస్ లోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ యూనియన్ కార్యాలయాలకు వెళ్లి బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఆర్ఎస్ ఉద్యోగులు, వివిధ రైల్వే ఉద్యోగ సంఘం నాయకులు దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించారు. తనకు చిన్ననాటి నుంచి సిఆర్ఎస్ తో ప్రత్యేక అనుబంధం ఉందని తన తండ్రి గారు ముత్యాల రెడ్డి కూడా సిఆర్ఎస్ ఉద్యోగి అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గుర్తు చేసారు.. ఇప్పుడు తాను తుడా ఛైర్మెన్ గా తన తండ్రి గారి జ్ఞాపకార్థం సి ఆర్ ఎస్ ఆవరణలో మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఆర్ఎస్ ఉద్యోగులు మాట్లాడుతూ తమ నివాస క్వార్టర్స్ లో నూతన రోడ్లు వేయాలని అదేవిధంగా తెలుగు గంగ నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన తుడా చైర్మన్ మరో ఆరు నెలల్లో నూతన రోడ్లను వేస్తామని, తెలుగంగ పైప్ లైన్ కోసం కమిషనర్ తో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో సిడి ఎమ్మెస్ హిమజ బాయ్, ఏ డబ్ల్యు పి ఓ శ్రీనివాసరావు, డిప్యూటీ సీఎం రమేష్, ఏడిఈ రాజా రాజమోహన్, ఉద్యోగ సంఘం నాయకులు బాబు, సదాశివరెడ్డి, ముని కుమార్, శశిధర్,మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంకరానంద స్వామి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**గుంతకల్లు ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ జాతీయతను చాటేందుకు ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆజాది కా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా" హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని నిర్వహించి,జాతీయ జెండాల తో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ప్రజల్లో దేశభక్తి తో పాటు చైతన్యాన్ని పెంపొందించిచడం కోసమే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ పి.గోపాల్, ప్రిన్సిపాల్ ఆర్ సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ అధికారులు శివయ్య, నాగార్జున తెలిపారు. ప్రతి ఇంట జాతీయ జెండా ఎగురవేసి దేశ సమగ్రతను చాటి చెప్పాలని వారు కోరారు.స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని,సమరయోధుల సేవలను గుర్తుచేసుకోవడమే ఈ ర్యాలీ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారుద

## పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీకి ఘనవిజయం



**ఒంటిమిట్ట ఆగస్టు 14( ప్రజా జ్యోతి న్యూస్ )** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల విజయం కు పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు ఇంచార్జి మంత్రి సబితమ్మ రవాణా మంత్రి రామ ప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి ఉప ఎన్నిక టిడిపి ఘనవిజయం సహకరించిన ధన్యవాదాలు తెలుపుతున్నామన రాజంపేట టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి మరియు పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశారు అలాగే పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి లత రెడ్డి గారు 6735 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారనీ అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో ముద్దు కృష్ణ రెడ్డి గారు 6312 ఓట్లతో విజయాన్ని సాధించి టీడీపీ బావుటా ఎగురవేశారు. ఈ రెండు విజయాలు ప్రాంతంలో టీడీపీ శక్తిని మరోసారి రుజువు చేశాయని, అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని తెలిపారు "ఈ విజయం కేవలం టీడీపీకి గెలుపు మాత్రమే కాదు, ప్రజల ఆత్మగౌరవానికి, స్వేచ్ఛకు నిదర్శనం. భవిష్యత్తులో పులివెందుల అభివృద్ధి కోసం మేము కృషి చేస్తాము. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు పులివెందుల రాజకీయ చరిత్రలో మలుపు తిప్పే ఘట్టంగా నిలుస్తుంది" అని నాగ ముని రెడ్డి పేర్కొన్నారు.

# కృష్ణారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన... కొణతాల ప్రసాద్

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 14** పోలవరం మండలం కృష్ణారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. కృష్ణారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కొణతాల ప్రసాద్, డైరెక్టర్లు వై వీర వెంకట సత్యనారాయణ, మిరియాల చంటి చే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా మరియు డైరెక్టర్ గా ఎన్నికైన వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తాయని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి.. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ఈ సంఘాలు ఎంతో సహాయ పడతాయని, ఈ సంఘాలు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు సరఫరా చేయటం, అలాగే పంట చేతికి వచ్చిన తర్వాత రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడం చేస్తాయని, ఈ సంఘాలు రైతులు సామాజిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటాయని రైతులు ఈ సంఘాల యొక్క సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.పంటలు రైతులు సాగు చేస్తే బాగుంటుందని ఇవన్నీ జరగాలంటే రైతు ఆర్థిక పరిస్థితి బాగుండాలని అలా వీరి బాగు కోసం వ్యవసాయ పరపతి సంఘాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వీటి ద్వారా రైతులు రుణాలు పొంది, సకాలంలో బ్యాంకులకు రుణాలు తీర్చాలని పేర్కొన్నారు.రైతుల బాగోగులను గుర్తించి వారికి దోహదపడే విధంగా స్పందించాలని, కూటమి ప్రభుత్వం రైతుల విషయంలో ముందుంటుందని ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి మేము సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గునపర్తి. చిన్ని, టిడిపి మండల అధ్యక్షుడు బొద్దు. కృష్ణ,టి.రాంప్రసాద్ కుంచే. దొరబాబు, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, కరిబండి. నాగరాజు, అల్లు. జగన్మోహన్రావు, జల్లేపల్లి. నరసింహారావు, జల్లేపల్లి. సూర్యనారాయణ, పంతుల రాంబాబు, జల్లేపల్లి.ధర్మరాజు, జల్లేపల్లి. సుబ్బారావు, కుడిదల. శ్రీను, అనిశెట్టి. రాధాకృష్ణ, బండి. బాబి, కాపా. రాంబాబు, జల్లేపల్లి. బాబి, మామిడిపల్ల. ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కూటమి అభ్యర్థులు విజయకేతనం



**ఒంటిమిట్ట ఆగస్టు 14** ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసి ఉప ఎన్నికలలో ప్రజాస్వామ్యం గెలిచింది రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ. పేర్కొన్నారు! ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుష్పగుచ్చా అని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అరాచకాలను ప్రజలు గుర్తుచేసుకొని వైఎస్ఆర్ పార్టీకి చిమ్మర గీతం పాడాలని 2024 ఎన్నికల లో అద్భుతమైన తీర్పు ఇచ్చి అధికారాన్ని కూటమి ప్రభుత్వానికి కట్టబెట్టారు. అదే పరంపర లో జడ్పీటీసీ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులను గెలిపించి విజయ్ కేతనం ఎగరవేశారని . ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ అవుతున్నాయి కాబ్బటి మరోసారి కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇకనైనా వైసీపీ నాయకులు బుద్ధితెచ్చుకోవాలి అని ఆయన హితావు పలికారు.

# ఫ్రీ బస్సు పథకం ఆటో కార్మికులకు పెను శాపం

**మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి గుంటకల్ కొత్త బస్టాండ్ వద్ద ఆటో కార్మికులు నిరసన చేస్తూ డిమాండ్.....**



**గుంతకల్లు ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** ఫ్రీ బస్సు పథకంతో ఆటో కార్మికులకు పెను శాపంగా మారకుండా మంత్రి నారా లోకేష్ ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి గుంతకల్లు కొత్త బస్టాండ్ వద్ద ఆటో కార్మికులు నిరసన చేస్తూ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ ఫ్రీ బస్సు పథకం లో భాగంగా మహిళల ఉచిత ప్రయాణానికి మేం వ్యతిరేకం కాదు దానిని మేము ఆహ్వానిస్తున్నాం. కానీ మాకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయమని డిమాండ్ చేస్తున్నాం.చాలామంది డిగ్రీలు చదువుకొని ఉద్యోగాలు దొరక్క ఆటో నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటో డ్రైవర్లకు సంక్షేమ బాధ్యత నేను తీసుకుంటానని నారా లోకేష్ హామీ ఇచ్చారు.త్రాగు నీరు టాయిలెట్ మౌలిక సదుపాయాలను కలిగిన ఆటో స్టాండ్లను ఏర్పాటు చేస్తామని, ప్రమాద బీమా ను హెల్త్ ఇన్సూరెన్స్ ఆటో ఇన్సూరెన్స్ ని కలిపిస్తామని పోలీసులు, ఆర్టీవో అధికారులు వేధింపులు లేకుండా చూస్తామని పోలీసు లకు ఆటో డ్రైవర్ల నుండి అపరాధ వసూలు చేయాలని టార్గెట్ ఇవ్వమని 13 లక్షల మందికి వాహన మిత్ర అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గిస్తామని,సబ్సిడీలో ఎలక్ట్రికల్ ఆటోలను ఇస్తామ ని హామీ ఇచ్చారు.నేటికీ సంవత్సరం అవుతున్న ఆటో కార్మికులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. అదేవిధంగా పట్టణంలో టౌన్ రైడ్ యాప్, ప్రైవేటు యాప్ల ఆటో కార్మికుల ప్రజల సంపద ను కొల్లగొట్టి నిలువున దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వమే తమిళనాడు, కేరళ రాష్ట్రంలో లాగా యాప్ ను నిర్వహించి వారి భారీ నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కార్మికుల పట్ల శాపంగా మారిన జీవో నెంబర్ 21 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆటో కార్మిక సమస్యలు పరిష్కరించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు హరి,రంగా, విరుపాక్షి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య పూజేశ్వర కోన ఆలయఅభివృద్ధికై కృషి చేస్తా

ఈవో శ్రీధర్



**సిద్ధవటం ఆగస్టు14** లంక మల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర కోన లోని అటవీ ప్రాంతంలోనీ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కార్య నిర్వహణాధికారి శ్రీధర్ తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ దర్శనానికి వెళ్లే శివ భక్తులు కాలి నడకన వెళ్లే రహదారి మరింత నాణ్యతగా ఉండేలా అధికారులతో మాట్లాడి రోడ్డును ఏర్పాటు చేయిస్తామని తెలిపారు నిత్య పూజ కోన పంచలింగాల గుడి వద్ద నుండి అటవీ ప్రాంతంలో కాలినడకన భక్తులు దర్శనానికి వెళ్లే రహదారి దాదాపు,3 కిలోమీ, వ్యవధిలో ఉన్న రహదారిపై పెద్దపెద్ద బండలు, ఉండడంతో మహాశివరాత్రి ఉత్సవాల్లో శివ దర్శనానికి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో వస్తారని గత ఏడాది జరిగిన ఉత్సవాల్లో భక్తుల రద్దీ ఎక్కువ కావడంతోప్రజలు కొంత ఇబ్బంది పడ్డారని మరల అలాంటి ఇబ్బందులు పడకుండా రహదారి భక్తులకు అణువుగా ఉండేలా చర్యలు తీసుకుంటామనీ అన్నా రు ఈ విషయం ఫారెస్ట్ అధికారులతో చర్చించి వారి అనుమతులు తీసుకొని రహదారి అభివృద్ధి కొరకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు

# భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిశాఖల అధికారుల అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ ఆదేశించారు.

**ఆగస్టు 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో డిజాస్టర్ మేనేజ్మంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం వుందని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రధానంగా గతంలో ఏయే ప్రాంతాలు వర్ష ముంపునకు గురయ్యాయో, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ ప్రాంతాల వివరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. చేపలవేటకు వెళ్లకుండా మత్స్యకారులను అప్రమత్తం చేయాలని మత్స్యశాఖ జేడీకి సూచించారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ తీగలు, స్తంభాలను పరిశీలించుకుని, ఎక్కడైనా మరమ్మతులకు గురై వుంటే వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు అన్ని మందులను సిద్ధంగా వుంచుకోవాలని సూచించారు. పోలీసు, రెవెన్యూశాఖల అధికారులు అప్రమత్తంగా వుండాలన్నారు. ఏవైనా ఇబ్బందులుంటే జిల్లా కేంద్రంలో 1077/ 7995576699, 08612331261 కంట్రోల్ రూం నెంబర్లను, డివిజన్, మండల కేంద్రాల్లోని కాల్ సెంటర్లు, స్థానిక సచివాలయాల్లో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్వో హుస్సేన్‌సాహెబ్, జడ్పీ సిఇవో మోహన్‌రావు, మత్స్యశాఖ జెడి శాంతి, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగప్రాజెక్టు ఎస్ఈలు దేశ్‌నాయక్, వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్య - ఉద్యోగ మార్కెట్‌లో అవకాశాలు అంశంపై అవగాహన కార్యక్రమం

**రాయచోటి ఆగస్టు 14 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఇంజనీరింగ్ ఉద్యోగ మార్కెట్లో అవకాశాలు- సవాళ్లు మరియు విజయానికి మార్గాలు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కే. కళ్యాణి రాధ, ప్రొఫెసర్ మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, జేఎన్టీయూ, అనంతపూర్ రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఇంజనీరింగ్ రంగం వేగంగా మారిపోతున్న పరిసరాల్లో, విద్యార్థులు మరియు యువ ఇంజనీర్లు సరైన దిశలో ప్రయాణించడం అత్యంత అవసరం అని, సాంకేతికతలో జరుగుతున్న వేగవంతమైన మార్పులు, పరిశ్రమలలో ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కొత్త ధోరణులు ఇంజనీరింగ్ ఉద్యోగ మార్కెట్‌ను మలుపు తిప్పుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఉద్యోగ మార్కెట్‌లో గత దశాబ్దంలో ఐటి, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్ వంటి సాంప్రదాయ విభాగాలతో పాటు డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి కొత్త విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తున్నాయని,అయితే పోటీ కూడా పెరుగుతున్న సందర్భంగా కంపెనీలు కేవలం డిగ్రీ లేదా సర్టిఫికేట్ కాకుండా, సమస్య పరిష్కార నైపుణ్యం, ఆవిష్కరణ దృష్టి, జట్టు సహకారం, మరియు నిరంతర విద్యా దృక్పథాన్ని ఎక్కువగా విలువ ఇస్తున్నాయి అని వివరించారు. ఉద్యోగ అన్వేషణలో విజయం సాధించడానికి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు టూల్స్, సిమ్యులేషన్ సాఫ్ట్‌వేర్‌లు, మరియు డేటా అనలిటిక్స్‌లో ప్రావీణ్యం సంపాదించాలని సర్టిఫికేషన్ కోర్సు చేయడం ద్వారా మార్కెట్లో ప్రత్యేకతను చాటుకుని విద్యార్థి దశలోనే పరిశ్రమలో ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వాస్తవ ప్రాజెక్టులు, వర్క్ కల్చర్, మరియు ప్రొఫెషనల్ నెట్వర్కింగ్‌కి పరిచయం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.సాఫ్ట్ స్కిల్స్ కమ్యూనికేషన్, లీడర్‌షిప్, టైమ్ మేనేజ్‌మెంట్, మరియు ప్రెజెంటేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ఇంటర్వ్యూలో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చు అని అభిప్రాయపడ్డారు. నెట్వర్కింగ్ మరియు ప్రొఫెషనల్ ప్లాట్‌ఫారమ్స్, వంటి ప్లాట్‌ఫారమ్‌లలో ప్రొఫైల్‌ను అప్డేట్ చేయడం, ప్రాజెక్టులు షేర్ చేయడం, పరిశ్రమ నిపుణులతో కనెక్ట్ అవ్వడం వల్ల అవకాశాలు పెరుగుతాయని వివరించారు నిరంతర అభ్యాసం ద్వారా కొత్త సాంకేతికతలు, టూల్స్, మరియు పరిశ్రమ ధోరణులపై నిరంతరం అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ కోర్సులు ద్వారా కొత్త నైపుణ్యాలు అలవర్చుకోవాలని. ఉద్యోగ మార్కెట్‌లో కఠినమైన పోటీ, గ్లోబల్ ఆర్థిక మార్పులు, మరియు సాంకేతిక పరిణామాల




వేగం వంటి అంశాలు సవాళ్లు అయినప్పటికీ, సరైన వ్యూహం, క్రమశిక్షణ, మరియు అనువర్తన శక్తి ఉంటే యువ ఇంజనీర్లు విజయాన్ని వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం డిగ్రీతో ఆగిపోకుండా, నిరంతర అభ్యాసం, ప్రాక్టికల్ అనుభవం, మరియు వ్యక్తిత్వ వికాసం ద్వారా తమ కెరీర్‌కి బలమైన పునాది వేయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో, "సాంకేతికతతో పాటు మన నైపుణ్యాలు కూడా అప్‌డేట్ అవుతూ ఉండాలి" అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటరమణ,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పులివెందుల జడ్పిటిసి గెలుపు ఒంటిమిట్ట గెలుపు చంద్రబాబు నాయుడు గారి పరిపాలనకు ప్రజలు ఇచ్చిన బహుమతి

**రిగ్గింగ్ల సంస్కృతి బెదిరింపుల సంస్కృతికి అవకాశం లేక వైసిపి తలుపులు వేసుకుని ఇంట్లో కూర్చుంది కేంద్ర బలగాలు కాదు అంతర్జాతీయ బలగాలు పెట్టినా కూడా వైసిపి ఎప్పుడు గెలవదు**

**వైసిపి దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసినందుకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి ఒంటిమిట్టలో ప్రజలు జేజేలు పలుకుతున్నారు**

**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 14 ప్రజా జ్యోతి** పులివెందుల ప్రజలకు ఈ ఎన్నిక స్వాతంత్రాన్ని ఇచ్చిందని గత 30 ఏళ్లలో వైయస్ కుటుంబ పాలనలో నలిగిపోయిన పులివెందుల ప్రజలు సంకెళ్లు తెంచుకొని ప్రజాస్వామ్యానికి నాంది పలికారని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు గురువారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విధ్వంసం సృష్టించడం దారుణాలు చేయడం హత్యలు చేయడం వల్ల ప్రజలు విసిగే త్తి పోయారని సొంత నియోజకవర్గ ప్రజలే జగన్మోహన్ రెడ్డి గారిని నమ్మేందుకు సిద్ధంగా లేరని దానికి నిదర్శనం పులివెందుల జడ్పిటిసి ఎన్నిక అని తెలిపారు వైసిపి హయాంలో బడుగు బలహీనవర్గాలను దారుణంగా వేధించారని దానికి తగిన విధంగా దేవుడు ఈరోజు గుణపాఠం చెప్పారని తెలిపారు చంద్రబాబు నాయుడు గారికి విమర్శించే స్థాయి జగన్మోహన్ రెడ్డి గారికి లేదని జగన్మోహన్ రెడ్డి గారికి ప్రజాస్వామ్యం తెలియకపోయినా పులివెందుల ప్రజలకు బాగా తెలుసు అని తెలిపారు కడప జిల్లాలో వైయస్ కుటుంబం 50 ఏళ్ల అరాచకాలు హింసకి తెరపడిందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వైసిపి నాయకులకు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన గుణపాఠం చెప్పారని ఒంటిమిట్టలో భారీ మెజార్టీ రావడానికి కారణం ఆయన కృషి కి తగిన ఫలితం అని తెలిపారు పులివెందుల ఒంటిమిట్టలలో ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఓటేశారని వచ్చే ఎన్నికల్లో కూడా పులివెందులలో కుటుంబదే విజయం అని చెప్పారు సిపిపై ఎంత వ్యతిరేకత ఉన్నదో ఈ ఎన్నికల బట్టి స్పష్టమవుతుందని చెప్పారు పోలీసులపై ఇష్టం వచ్చినట్లు విమర్శించడం సబబు



కాదు అని చెప్పారు చంద్రబాబు నాయుడు గారు క్రమశిక్షణతో బాబా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం గా ఆయన అడుగుజాడలలో నడుస్తున్నారని చెప్పారు పులివెందుల ఒంటిమిట్టలో టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇర్షాద్ రోఫా షరీఫ్ కొండ బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా పాలకులు

**ఆగస్టు 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ) గూడూరు** విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జీవో ప్రతుల దహనం, టవర్ క్లాక్ వద్ద ధర్నా చీకటి జీవో రద్దు చేసేంత వరకు పోరాటం ప్రభుత్వానికి ఏఐఎస్ఎఫ్, పీడీఎస్ యూ నాయకుల హెచ్చరిక రాష్ట్ర ప్రభుత్వ పాలకులు కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా మారి వారికి అనుకూలంగా రూపొందించిన చీకటి జీఓను వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో ధర్నా, జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేట్ విద్యా సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థి సంఘాలలో పనిచేసి నేడు సీఎం స్థాయిలో ఉన్నారన్నారు. నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలకీ ఊడిగం చేయాలనే ఉద్దేశ్యంతోనే చీకటి జీవో తెచ్చారని విమర్శించారు. విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతినిధులకి విద్యా సంస్థలలో ప్రవేశం లేకుండా జీవో చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సునీల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కొత్తగా పరిపాలించేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా సంస్థల్లో రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులకు ప్రశవేశాన్ని నిషేదిస్తూ



ఉత్తర్వులు జారీ చేయడం దారుణమన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైతే గేట్లు పగులగొట్టి విద్యా సంస్థలలోకి దూసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి చీకటి జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సునీల్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యలు పరిష్కరించకుండా చీకటి జీవో తీసుకురావడం సరి కాదన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులకు ప్రవేశం లేకుండా జీవో తీసుకురావడం దారుణమన్నారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకు ముందు చీకటి జీవో ప్రతులను దహనం చేశారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో వాకిటి శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్

**ప్రజా జ్యోతి పత్తికొండ** టిడిపి సీనియర్ నాయకుడు కేయి శ్యాం కుమార్ కు అత్యంత సన్నిహితుడు వాకిటి శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ పత్తికొండ పట్నంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకుడు వాకిటి శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ హొసూర్ గ్రామంలో టిడిపి పార్టీకి ఎనలేని కృషిచేసిన వాకిట శ్రీనివాసులు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. హొసూర్ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ గ్రామంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అన్నారు. ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేక హత్య చేశారని అన్నారు. వాకిటి శ్రీనివాసులు లేని లోటు టిడిపి పార్టీకి హొసూర్ గ్రామానికి తీరని లోటు. వాకిటి శ్రీనివాసులు ఏ లోకంలో ఉన్న ఆయన ఆత్మకు శాంతి




చేకూరాలని అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండదండలుగా ఉంటామని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ తెలియజేశారు.

## నూతన అధ్యక్షులు కొణ తల. ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలసిన వ్యవసాయ అధికారి... కె రాంబాబు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 14** పోలవరం మండలం ది.కృష్ణారావు పేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా కొణతల. ప్రసాద్, బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనను పోలవరం మండలం వ్యవసాయ అధికారి కే. రాంబాబు, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో ఉండాలని ఎరువులు కొరత లేకుండా చూడాలని ఆయనకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ కె.రమ్య పాల్గొన్నారు.

## ప్రధానమైన సమస్యలపై కలెక్టర్ ను కలిసిన కడమకుంట్ల సర్పంచ్

**సర్పంచ్ శ్రీమతి మస్తాన్ బి గౌరవ సలహాదారుడు సుల్తాన్**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలో ని కడమకుంట్ల గ్రామపంచాయతీ సమస్యలపై గురువారం కర్నూల్ కలెక్టర్ ని గౌరవనీయులు సర్పంచ్ శ్రీమతి మస్తాన్ బి మరియు గౌరవ సలహాదారుడు సుల్తాన్ కలెక్ట్ ను కలిసి ప్రధానమైన సమస్యలపై కలెక్టర్ నిర్వహించిన ప్రత్యేక సదస్సులో పాల్గొని కడమకుంట్ల నుండి రోడ్లపాడు రోడ్డు, లంకయపల్లి నుండి కడమ కుంట్లకు రోడ్డు వెయ్యాలని అదేవిధంగా కడమ కుంట్ల , లంకాయ పల్లి రోళ్ళపాడు తండా ఎల్లమ్మ గుట్ట తండా గ్రామాలలో స్మశానవాటికలు లేనందున వాటికి కావాల్సిన స్థలాలు ఏర్పాటు చేయాలని ఉషనాపురం గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అనేక సమస్యలను కలెక్టర్ దృష్టికి తెలుపడమైన ది ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త బుజ్జులు సాహెబ్ రోళ్ళపాడువెంకటేశ్వర్లు దుబ్బ రాజాసాహెబ్, చిట్టి, నసరుద్దీన్ సచివాలయం ఇంజనీర్ రాజేష్ పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్

**హరితాంధ్ర కోసం అడుగేద్దాం ఎమ్మెల్యే**

**పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్**



**ప్రజా జ్యోతి పత్తికొండ** మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారమని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ తెలిపారు. పత్తికొండ పట్టణంలోని కర్నూల్ రోడ్డు లో మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంలో గురువారం అధికారులు, నాయకులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు కాలుష్యం గ్లోబల్ వార్మింగ్ నుంచి భూమిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని అన్నారు. చెట్ల నాటడం వల్ల మంచి వర్షాలు కురుస్తాయని ఆ వర్షాల వల్ల కురిసిన నీటిని ఆదా చేయాలని అన్నారు. పర్యావరణం నుండి భూమిని కాపాడుకునేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే సరైన మార్గమన్నారు. మన భూమిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పత్తికొండ పట్టణంలో ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని కోరుతున్నామన్నారు.

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి లను నారా లోకేష్ గారికి కనుకగా ఇస్తున్నాము

**- తెలుగుదేశం పార్టీ మండల2 క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 14 ప్రజా జ్యోతి** 30 సంవత్సరాల తర్వాత పులివెందుల మరియు ఒంటిమిట్టలో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు జరిగాయని, ఓటర్స్ అంతా కూటమి అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను చూసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించారు అని ఆయన అన్నారు. ఈ గెలుపును తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారికి కానుకగా ఇస్తున్నామని, వచ్చే స్థానిక ఎన్నికలలో కూడా ఇదేవిధంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వచించి, ప్రజల మనసును గెలుచుకొని గెలుస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిపి నియోజకవర్గం నాయకులు . నాగభూషణ్ రెడ్డి, ధన, రామ్మోహన్, అంజి, బాబు కూడా పాల్గొన్నారు.

# జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు,



**ఆగస్టు 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సాగునీటి సలహామండళ్ల సభ్యులు సమష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి సీఎం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ కాన్ఫరెన్సుకు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లాలోని సాగునీటి సలహామండలి సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సాగునీటి వ్యవస్థ సమర్థ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సాగునీటి సలహామండలి సభ్యులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు, చెక్‌డ్యామ్‌లు, చెరువుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. మరమ్మతు పనులను ముందుగానే గుర్తించి పూర్తిచేయాలన్నారు. జలాశయాల వద్ద మెయింటెనెన్స్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. సాగునీటి సలహామండలి సభ్యులందరూ సాగునీటి నిర్వహణలో కీలకంగా పనిచేయాలని, రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. సోమశిల, కండలేరు జలాశయాల నుంచి చివరి పంట వరకు సాగునీటిని అందించడం, భవిష్యత్‌లో సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా భూగర్భజలాలను పెంచడంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌వో హుస్సేన్ సాహెబ్, సోమశిల పెన్నా, కనుపూరు ప్రాజెక్టు కమిటీల చైర్మన్లు వేలూరు కేశవచౌదరి జెట్టి రాజగోపాల్‌రెడ్డి, చిన మస్తానయ్య, ఇరిగేషన్ సోమశిల తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్‌ఈలు దేశ్‌నాయక్, వెంకట రమణా రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు కమిటీల వైస్‌చైర్మన్లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## రాయచోటిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జిల్లాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించనున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 14 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్, రాయచోటిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 2025 ఆగస్టు 15వ తేదీ ఉదయం 8:30 గంటలకు ఘనంగా నిర్వహించ బడనున్నాయి .ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి గారు అధ్యక్షత వహించనున్నారు. దేశభక్తి భావాన్ని మరింత బలపరిచే ఈ వేడుకల్లో జాతీయ పతాక ఆవిష్కరణ, గౌరవ వందనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి .జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకలకు హాజరై దేశభక్తిని ప్రదర్శించాలని జిల్లా రెవెన్యూ అధికారి కోరారు.జిల్లా రెవెన్యూ అధికారి, అన్నమయ్య జిల్లా

## కరవురహిత ఆంధ్ర లక్ష్యం సీఎం చంద్రబాబు

**భూగర్భ జలాలు పెంపు, చెరువుల సంరక్షణపై కలెక్టర్లకు ఆదేశాలు**



**బాపట్ల ఆగస్టు 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్‌ను కరవురహిత రాష్ట్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భూగర్భ జలాలు పెంపు, చెరువులు కాల్వలు నీటితో నింపడం, పూడికతీత పనులు పూర్తి చేయడం వంటి అంశాలపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు, సాగునీటి సంఘాల నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ, జల వనరుల శాఖలు ఆటో మిషన్ మోడ్‌లో పనిచేయాలని సూచించారు.బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, భారీ వర్షాలతో చెరువులు, కాల్వలు దెబ్బతినకుండా పర్యవేక్షణ చేయడం, ఆయకట్టు చివరి భూములకూ నీరందించడం, రైతులను సేంద్రియ, ఉద్యాన పంటల సాగు వైపు ప్రోత్సహించడం ముఖ్యమని సూచించారు. వర్షాల సమయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి చెరువు, కాల్వ మరమ్మతు పనులు పూర్తిగా పరిశీలించాలని ఆయన అన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, జల వనరులశాఖ ఎస్పీ అబూతలీమ్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం లో బ్యాంకుల పాత్ర కీలకం

**– లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్**




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం లో జాయింట్ మండల స్థాయి బ్యాంకర్స్ కమిటీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో వివిధ బ్యాంకుల ప్రతినిధులు ,అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కలసి, రుణాలు, డిపాజిట్లు, ప్రభుత్వ పథకాల అమలు, మరియు ఆర్థిక చేర్పు సంబంధిత అంశాలపై చర్చించడానికి పొందూరు మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పేడాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలలు కు రుణాలు ఇచ్చి పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా చేయాలనేది ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దానికి అనుగుణంగా బ్యాంకర్లు అందరూ సహకరించాలని ,సెర్ప్ సంస్థ ఆదేశాలను పాటించాలని సూచించారు .నాబార్డు జిల్లా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి గ్రామం లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని ,ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ను అమలయ్యేలా కృషి చెయ్యాలని తెలియ చేసారు .డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ బ్యాంకు లింకేజి మాట్లాడుతూ డిజిటల్ సూక్ష్మ రుణ ప్రణాళిక అమలుకు సహకరించాలని, మహిళలలకు వ్యాపార రుణాలు ఇచ్చి ప్రోత్సాహం అందజేయాలని తెలియచేసారు .వీటితో పాటు పీఎం సూర్యగర్ పథకం అమలు ,జనసురక్ష పథకం ప్రగతిని ,కౌలు రైతుకు రుణాలు గురించి లీడ్ బ్యాంకు మేనేజర్ పేడాడ శ్రీనివాసరావు గారు బ్యాంకర్ల తో లైన్ డిపార్ట్మెంట్ ల తో సమీక్షించారు .ఈ కార్యక్రం లో లీడ్ బ్యాంకు మండల కన్వీనర్ బలరాం ,బ్యాంక్ సిబ్బంది ,అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ,ఎలెక్ట్రికల్ డిపార్టుమెంట్ ,ఏపీఎం లు ,వివో లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన


**– ఇంటింటా సర్వే చేపట్టిన తాడివలస పి. హెచ్.సి సిబ్బంది**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** సీజనల్ వ్యాధులు ప్రబలే నేపద్యంలో పొందూరు మండలం తాడివలస పి.హెచ్.సి సిబ్బంది ముందస్తు చర్యల్లో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహించి అవగాహన కలిగించారు. డాక్టర్ నవీన్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నాయుడు వీధితో పాటు పలు వీధులలో ఇంటింటికీ వెళ్ళి ప్రజల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన పలు సూచనలు అందజేశారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని , ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# భూగర్భ జలాల స్థాయి పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




**రాయచోటి, ఆగస్టు 14 ప్రజా జ్యోతి** జిల్లాలో భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదించారు. గురువారం అమరావతి నుంచి భూగర్భ జలాల పరిణామాల స్థాయిపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, జల వనరుల సిబ్బంది తదితరులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణయ్య, కంచాల చెరువు కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి, శెట్టిపల్లి పెద్ద చెరువు చైర్మన్ రవీంద్రారెడ్డి సాగునీటి వినియోగదారుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ జిల్లాలోని మూడు మండలాల్లో భూగర్భ జల పరిణామాలు 20 శాతం కన్నా తక్కువగా ఉన్నాయని, భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదించారు. రాజంపేట డివిజన్ లో అధిక వర్షపాతం నమోదు కావడం, అలాగే తిరుమలలో కురిసిన వర్షం ఈ ప్రాంతాలకు చేరుకోవడం వల్ల భూగర్భ జల పరిణామాల స్థాయి బాగుందన్నారు. మదనపల్లి డివిజన్ లో భూగర్భ జలాల స్థితి యావరేజ్ స్థాయిలో వుందని కలెక్టర్ వివరించారు. రాయచోటి డివిజన్ లో కూడ భూగర్భ జలాల స్థాయి తక్కువగా ఉందన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో వర్షపాతం లోటు 60 శాతం వరకు ఉండడంతో పాటు జిల్లాలో అధికభాగం రాతి భూములు ఉండటం, భూభాగం స్లోప్‌గా ఉండడం వల్ల వర్షపు నీరు పల్లపు ప్రాంతాలకు చేరిపోతుండటం వల్ల భూగర్భ జలాల నిల్వలు తగ్గుతున్నట్లు కలెక్టర్ వివరించారు.వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలు చేపట్టడం, చిన్నచిన్న చెక్ డ్యామ్‌లు నిర్మించడం, వర్షపు నీటిని నిల్వచేసే ఫార్మ్ పాండ్ల నిర్మాణాలు చేపట్టి భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సీఎంకు వివరించారు. ఇరిగేషన్ వనరులు పరిమితంగా వున్న కారణంగా జిల్లాలో తాగునీరు మరియు సాగు నీటి అవసరాలకు అధికంగా బోర్‌వెల్స్‌పై ఆధారపడుతున్నామన్నారు. అయితే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా వెళుతున్న నీటి ప్రవాహాల వల్ల కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల స్థాయి మెరుగుపడుతున్నట్లు కలెక్టర్ సీఎంకు నివేదించారుఅంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ భూగర్భ జలాల సంరక్షణ అందరి బాధ్యత జిల్లా కలెక్టర్లు, సాగునీటి సంఘాల వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూగర్భ జల పరిణామాల స్థాయి పెంపుదలకు కృషి చేయాలన్నారు. ప్రధానంగా వర్షపు నీటిని నిల్వ చేయడానికి రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ప్రోత్సహించడం, చెరువుల్లో పూడికతీత పనులు, చెక్ డ్యామ్ లు, ఫారం పాండ్ల నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. గ్రామస్థాయిల్లో నీటి సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు అధికారులు, రైతులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సభ్యులు కలిసికట్టుగా నీటి వనరులను ఆదా చేస్తే భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించవచ్చని సీఎం ఆదేశించారు.

## వీధి కుక్కల దాడిలో ఆవు దూడ మృతి

**– విచ్చలవిడిగా వీధుల్లో కుక్కల స్వైర విహారం**

**– కుక్కల బెడద తో భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కృష్ణాపురం గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా వీధుల్లో సంచరిస్తున్నాయి. రోజు రోజుకు కుక్కల సంఖ్య పెరిగిపోవడం తో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. గురువారం నాడు గ్రామంలో ఓ ఆవుదూడ పై కుక్కలు దాడి చేశాయి. ఆవు దూడను మేత కోసం అని వదలగా సుమారు 10 నుండి 15 కుక్కలు ఒక్కసారిగా అతి దారుణంగా దాడి చేసి ఆవు దూడను చీల్చి చెండాడి చంపేశాయి. దీంతో గ్రామంలో వీధి కుక్కలు ఎక్కడిక్కడే తిరగడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ క్షణం ఏం జరుగుతుందో అని భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూలులో అంగరంగ వైభవంగా ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**గుంతకల్లు ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఉరవకొండ రోడ్డులో గల శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలందరూ కృష్ణుని మరియు గోపికా వేషధారణలో అలరించారు.ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ మంజునాథ్, కరస్పాండెంట్ ఓంకారప్ప మరియు గురు, ప్రధాన ఉపాధ్యాయురాలు నాగమణి, సీఈవో శ్రీనివాస్, ఇన్చార్జి సరోజమ్మ పాల్గొని మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి అనేది భారతదేశంలో జరుపుకునే ముఖ్యమైన పండగ, హిందూ మాసం శ్రావణ మాసంలో కృష్ణపక్షం 8వ రోజు జరుపుకుంటారని, ఇది శ్రీకృష్ణుని జన్మదిన సూచిస్తుంది. దేశవ్యాప్తంగా అందరూ ఆనందంగా కొలుస్తారని, ఈ పండుగ సందర్భంగా విష్ణువు అవతారమైన శ్రీకృష్ణుడిని గౌరవిస్తారు సాధారణంగా ఆగస్టు సెప్టెంబర్ లో వచ్చే జన్మాష్టమి శ్రీకృష్ణుడి, గోపికల అలంకరణలో విద్యార్థుల పిల్లలతో పాఠశాలలో ఉట్టి కొట్టించడం వివిధ ఆటలతో ఆనందంగా జరుపుకుంటారని వారు తెలిపారు.

## బాపట్లలో 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి కలెక్టర్ సమీక్ష

**భారీ వర్షాల మధ్య వైభవంగా నిర్వహణకు ఏర్పాట్లు వేగవంతం**



**బాపట్ల ఆగస్టు 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా జాతీయ పండుగ జరగాలన్నారు. గురువారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో వేడుకల ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. ఈ వేడుకలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, స్టాల్స్ ప్రదర్శన ప్రాంతాలను పరిశీలించి, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సమీక్షలో జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు జెండా పండుగకు సర్వం సిద్ధం

ఏర్పాట్లను పూర్తి చేసిన జిల్లా అధికారులు

పరేడ్ గ్రౌండ్ లో జెండాను ఆవిష్కరించనున్న గౌ. రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అలరించనున్న సాంస్కృతిక ప్రదర్శనలు, ఆకట్టుకోనున్న శకటాలు, స్టాళ్లు

రాయచోటి జిల్లా కేంద్రంలో ఘనంగా 79వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి, ఆగస్టు 14 ప్రజా జ్యోతి** ఈ నెల 15న శుక్రవారం ఉదయం రాయచోటి జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ వేడుకలకు గౌ.రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు.

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల వివరాలు:**

ఉదయం 8:50 గంటలకు అన్నమయ్య జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాక, పరేడ్ ద్వారా "జనరల్ సెల్యూట్" ప్రదర్శన. 08:55 – కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆగమనం, పరేడ్ ద్వారా "జనరల్ సెల్యూట్" ప్రదర్శన. 08:58 – ముఖ్య అతిథిగా గౌ.రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగమనం. 09:00 – జాతీయ పతాకావిష్కరణ. 09:05 – ముఖ్య అతిధి చే పరేడ్ సందర్శన09:15 – గౌ. మంత్రివర్యుల సందేశం. 09:45 – పోలీసుల కవాతు కవాతు. 09:50 – స్వాతంత్ర్య సమరయోధుల సన్మాన కార్యక్రమం. 09:55 – డాగ్ షో 10:00 – వివిధ ప్రభుత్వ శకటముల ప్రదర్శన. 10:30 – అగ్నిమాపక శాఖ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు, అగ్నిమాపక శాఖ ప్రదర్శన. 11-00 – సాంస్కృతిక కార్యక్రమం, ఎన్.సి.సి మరియు స్కౌట్స్‌లో పాల్గొనే వారి ఫోటో షూట్. 11:10 – ఉద్యోగులకు ఉత్తమ సేవా సర్టిఫికెట్ల ప్రదానం .11:55 – ముఖ్య అతిధి వివిధ శాఖల స్టాళ్ల సందర్శన, లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ. 12:05 గంటలకు జాతీయ గీతంతో కార్యక్రమం ముగింపు. ఈ వేడుకలలో జిల్లా నందలి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, పాత్రికేయులు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

దివ్యాంగులు భగవత్ స్వరూపులు : సూర్య మోహన్

దివ్యాంగులకు రూ.50 వేలు విలువ చేసే ఆట వస్తువులు బహుకరణ



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), పోడూరు, ఆగస్టు -14:** దివ్యాంగులు భగవత్ స్వరూపులు దివ్యాంగులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని పరకాల ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్ అన్నారు. పోడూరు మండలం కవిటం పరకాల ట్రస్ట్ కార్యాలయంలో గురువారం పాతికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య మోహన్ మాట్లాడుతూ కార్యదర్శి పరకాల రమేష్ బాబు, అనురాధ( రచయిత్రి విశ్రాంతి అధ్యాపకురాలు ) దంపతుల మనువలు పరకాల రేయాన్స్, పరకాల రిడాన్స్ అమెరికాలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి జీతం నుంచి 500 డాలర్లు అందించడం జరిగిందన్నారు. ఆ మొత్తాన్ని రూ.50 వేలు పోడూరులోని భవిత కేంద్రంలో చదువుతున్న దివ్యాంగులకు ప్రింటర్, రంగులరాట్నం ఉయ్యాలను అందిస్తున్నామన్నారు. దివ్యాంగుల పిల్లలకు మరి ప్రత్యేక అవసరాలు తీర్చేందుకు అవసరమైన వస్తువులు అందజేయడం ఆత్మసంతృప్తిని కలిగించింది అన్నారు. తొలుత కవిటంలోని పరకాల ట్రస్ట్ కార్యాలయం వద్ద వైద్యులు పోడూరి కృష్ణమూర్తి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సతీష్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు అన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాల పిల్లలు హాజరవుతారని, అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పరకాల ట్రస్ట్ కార్యదర్శి పరకాల రమేష్ బాబు సభ్యురాలు పరకాల అనురాధ పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం విడనాడాలి

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 14 కర్నూలు** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజల ఆరోగ్యం పట్ల, ప్రజల ప్రాణాల పట్ల నిర్లక్ష్యం విడనాడి ప్రభుత్వ నిబంధనలను పాటించని, స్కానింగ్ సెంటర్లు హాస్పిటల్ దాడులు నిర్వహించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు అలాంటి వాటిని ప్రోత్సహించే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిమాండ్ చేశాడు గురువారంనాడు స్థానిక సిఆర్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రైవేట్ హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్ల పైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వల్ల కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లు, అర్హత లేని టెక్నీషియన్లు విచ్చలవిడిగా స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లింగ నిర్ధారణ చేస్తా ఉన్న వీటి పైన పలుమార్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్లినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు, మనుషుల ప్రాణాలు పోయినప్పుడు మాత్రం హడావిడి చర్యలు తప్ప ముందస్తు చర్యలు తీసుకోకపోవడానికి చూస్తా ఉంటే అనేక అనుమానాలకు తావిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కర్నూల్ నగర నడిబొడ్డులో ఏం హెచ్ అనే పేరుతో ఒక వ్యక్తి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే చిన్న డబ్బాలో డబ్బా లాంటి గదులలో సర్జరీలు చేస్తూ ఉన్నారని దీనిపైన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ గా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి రాతపూర్వకంగా ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నించారు, డి ఎం హెచ్ ఓ కార్యాలయానికి కూతవేటు దూరంలో అనేక దయాగ్నోస్టిక్ సెంటర్లు ఎలాంటి అనుమతులు లేకుండానే వైద్య పరీక్షలు చేస్తున్నారని అనేకమార్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటికి ముగ్గురు డిఎం హెచ్ ఓ లు మారిపోయారు తప్ప ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు అన్నారు, రక్ష హాస్పిటల్ లో యాజమాన్య ధనదాహానికి నిండు చూలాలు ప్రాణాలు కోల్పోతే కేవలం హాస్పటల్ స్టోర్ రూమ్ కి తాళం వేసి, షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి లింగ నిర్ధారణ చేసిన హాస్పిటల్ యాజమాన్యాన్ని, ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని వారు ప్రశ్నించారు కర్నూలు నగరంలో రోజు ఏదో ఒక హాస్పిటల్లో ప్రజల ప్రాణాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోవడం చూస్తా ఉంటే ప్రజల ప్రాణాలతో మాకేంటి పని ప్రవేట్ హాస్పిటల్స్ ఇచ్చే కానుకలే మాకు ముఖ్యం అనే చందంగా ఉందని ఆయన విమర్శించారు ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్లక్ష్యం విడనాడి అనుమతి లేని స్కాలింగ్ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు ప్రభుత్వ నిబంధనలను పాటించని రక్ష హాస్పిటల్ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయించాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న నగర నాయకులు అఖిల్, కలాకర్, రవి శివ తదితరులు పాల్గొన్నారు




# ప్రతి ఇంటిపై మువ్వనలు జెండాను ఎగురవేద్దాం ...

బిజెపి ఇంచార్జ్ డాక్టర్ శరత్ కుమార్..

**పాతపట్నం ఆగస్టు 14 ప్రజా జ్యోతి న్యూస్..** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి గ్రామంలో హర్గర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం టౌన్ భారీ ర్యాలీని నిర్వహించారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రారంభించింది. దీని ఉద్దేశ్యం ం ప్రతి ఇంట్లో జాతీయ పతాకం ఎగురవేయడం ద్వారా ప్రజల్లో దేశభక్తి మరియు దేశ సమగ్రతను కాపాడే దిశగా అడుగులు వేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాతపట్నంలోని పలు స్కూల్ విద్యార్థి విద్యార్థులు యాజమాన్యం పోలీసులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నరు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారులలో చిన్నారులు అందర్నీ ఆకట్టుకున్నారు..




## విశిష్ట సేవలకు గుర్తింపుగా ఇచ్చే ప్రతిష్టాత్మక సేవాపతకానికి స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ, నాయబ్ ఉస్మాన్ ఘనీ ఖాన్ ఎంపిక

అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు.



**రాయచోటి ఆగస్టు 14 ప్రజా జ్యోతి** శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక విశిష్ట సేవా పతకాన్ని అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ, (2072) నాయబ్ ఉస్మాన్ ఘనీ ఖాన్ కు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు. ఏఎస్ఐ ఉస్మాన్ ఘనీ ఖాన్ ను ప్రత్యేకంగా అభినందించారు నాయబ్ ఉస్మాన్ ఘనీ ఖాన్ 1987 వ సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలో మదనపల్లి వన్ టౌన్, మదనపల్లి తాలూకా, మొలకలచెరువు, బి.కొత్తకోట, గుడిపాల, ఎర్రావారిపాలెం, సీఐ సెల్ లో, తదితర పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించి ఉన్నతాధికారుల ప్రశంశలు పొందారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్నారు.

## త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

తుగ్గలి ఎస్ఐ, సిఐ లకు ఆహ్వానం



**ప్రజా జ్యోతి తుగ్గలి** త్రైత సిద్ధాంత– ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక తుగ్గలి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు, మండల కేంద్రమైన తుగ్గలి లో ఆగస్టు 16వ తేదీన త్రైతసిద్ధాంతం – ప్రబోధ సేవ సమితి హిందూ జ్ఞాన వేదిక – తుగ్గలి కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, 17వ తేదీన ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. అందువల్ల ఈ వేడుకలలో పాల్గొనాలని తుగ్గలి ఎస్ఐ బాల నరసింహులు ను మరియు పత్తికొండ రూరల్ సిఐ పులిశేఖర్ గౌడ్ ను కమిటీ వారు ఆహ్వాన పత్రాలు, త్రైతసిద్ధాంత గ్రంథాలు అందజేసి ఆహ్వానం పలకడం జరిగింది. అందుకు వారు మాట్లాడుతూ పండుగను సాంప్రదాయ పద్ధతిగా, ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా దైవభక్తితో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక – తుగ్గలి కమిటీ అధ్యక్షుడు సభ్యులు చంద్ర శేఖర్, చెన్నయ్య, ధనుంజయ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో పంద్రాగస్టు కవాతు రిహార్సల్ సమీక్షించిన ఎస్పీ తుషార్ డూడీ

వేడుకల్లో కవాతు మరింత సుందరంగా భద్రతా చర్యలు కట్టుదిట్టం



**బాపట్ల ఆగస్టు 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో పంద్రాగస్టు కవాతు సాధనను గురువారం జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఐపీఎస్ పరిశీలించారు. కవాతు రిహార్సల్ సుందరంగా జరిగిందని ప్రశంసించిన ఆయన, స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మరింత క్రమశిక్షణ, ఐక్యతతో కవాతు నిర్వహించాలని సూచించారు.అతిథులు, ప్రజలు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శకటాల వరుస క్రమాన్ని పాటించడంతో పాటు, ఆడిటోరియం లోపల, వెలుపల కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు. సమీక్షలో ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, ఎస్‌బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, పట్టణ ఇన్స్పెక్టర్ ఆర్. రాంబాబు, ఆర్.ఐలు షేక్ మౌలుద్దీన్, టి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7న చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభ.




**పోడూరు / ఆచంట, ఆగస్టు 14,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో సెప్టెంబర్ 7వ తేదీన చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభ జరుగుతుందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూడిద జోగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆచంట వేమవరం కరిన్ని బత్తుల కళ్యాణ మండపంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ చేనేత సొసైటీ కి రూ.156 కోట్లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు చేనేత వస్త్రాల తో తయారు చేసిన యూనిఫారం అందజేయాలని అన్నారు. కార్మికులకు జీవనోపాధి కల్పించడం మరో సాంప్రదాయ చేనేత కలను కాపాడుకోవడానికి రూపొందించిన 11 రకాల రిజర్వేషన్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వాసా రామలింగం, గుడిమెట్ల సుబ్బారావు, బోపే నాగశంకరం మాణిక్యం, కాసా ఉమా కోటేశ్వరరావు, అంకం శెట్టి కోట నాగయ్య, పుడక వెంకటేశ్వరరావు, టి శ్రీనివాసరావు, చల్ల వీరభద్రం వాసా ప్రదీప్ కుమార్, తమ్మి నాగరాజు, సిద్ధాని వెంకటేశ్వరరావు, వాసా కోట మల్లయ్య, చల్లా వీర వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్న కొత్తవలస బాలుర పాఠశాల విద్యార్థులు.

పట్టించుకోని ఉపాధ్యాయులు.


**అనంతగిరి మండలం ఆగస్టు 14. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** విద్యార్థి దశలో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థానాలను అధోరించి కలెక్టర్లు. డాక్టర్లు. ఇంజనీర్లు వంటిఉన్నత చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే విధంగా బిడ్డలు తయారవ్వాలని తల్లిదండ్రులు కలలుగంటారు తల్లిదండ్రుల ఆశయాలను కలలను అడియాసలు చేస్తూ నేడు విద్యార్థులు చదువులు పక్కనపెట్టి చెడు అలవాట్లకు బానిసై చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఆలస్యంగావెలుగులోకి వచ్చిన సమాచారం. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం కొత్తవలస గిరిజన బాలురు ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు కలిసి స్థానిక కిరాణా షాప్ వద్ద ఇటీవల కాలంలో చిల్లర దొంగతనానికి పాల్పడ్డారని స్థానిక కిరాణా వ్యాపారాలు పాఠశాల హెచ్.ఎం కి ఫిర్యాదు చేయడంతో విద్యార్థులు భయపడి తరగతులు విడిచిగైర్హాజరుఅయినట్లు ఆలస్యంగాసమాచారం వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది కొంతమేర నిర్లక్ష్య ధోరణి అశ్రద్ధ విచ్చలవిడిగా విద్యార్థులను పాఠశాల అరుణ నుండి బయటికి విడిచిపెట్టడం వల్ల విద్యార్థులు ఇటువంటి చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నారని స్థానికుల సమాచారం. ఇదిలా ఉండగా జరిగినసంఘటన బయట సమాజానికి తెలిస్తే పాఠశాల పరువు పోతుందనే నెపంతో ఉపాధ్యాయ సిబ్బంది కొందరు స్థానికరాజకీయ నాయకులను పాఠశాలకు పిలిపించుకొని చర్చలు జరిపి గోప్యంగా మాఫీ చేశారని స్థానికులు చెప్తున్నారు. విద్యార్థులు దొంగతనానికి పాల్పడలేదని పాఠశాల విడిచిపెట్టి గైరహాజరయ్యారని కొందరు చెబుతున్నారు. ఏదేమైనప్పటికీ విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టిమందలించకపోతే విద్య వ్యవస్థ సర్వ నాశనం అవుతుందని ఉపాధ్యాయులు ఈ విషయం గమనించి శాఖ పరమైన నిర్ణయాలు తీసుకోవాలని కొందరు తల్లిదండ్రులు కోరుతున్నారు. జరిగిన సంఘటనపై పాఠశాల హెచ్.ఎంను ప్రజా జ్యోతి దినపత్రిక వివరణ కోరగా జరిగిన విషయం వాస్తవమేనని స్థానిక పెద్దలతో కలిసి మాట్లాడి సమస్య పరిష్కారం చేశామని. ఇటువంటి జరగకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటామని హెచ్.ఎం వివరణ తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులుతల్లిదండ్రులు వద్ద ఉన్నారని ఆయన అన్నారు.

## శారద.విద్యానికేతన్ ప్రవేట్ స్కూల్లో వెల్దుర్తిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 14** వెల్దుర్తి మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎంతో ప్రతిష్టాత్మకమైన శారద, విద్యానికేతన్ స్కూల్లో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా చిన్నారులతో శ్రీకృష్ణ జన్మాష్టమి ఎంతో వైభవంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు చిన్న వయసునుండే భగవద్భక్తి అలబడుతుందని శ్రీకృష్ణ లీలలు అర్థమవుతాయని తద్వారా వాళ్లు భవద్గీత, భాగవతం లాంటి మహోన్నత గ్రంథాలను మానవీయ విలువలను క్రమశిక్షణను, దైవభక్తిని చిన్న వయసునుండే అర్థం చేసుకుని జీవితంలో ఎదిగే అవకాశాలుంటాయని శారద, విద్యానికేతన్ కరస్పాండెంట్ జల ప్రతాప్ తెలిపారు.

# అక్రమ సంబంధమే హత్యకు కారణం ..







రహస్య ప్రియుడుతో కలిసి భర్తను చంపిన భార్య ...
నల్లి రాజు హత్య కేసులో వీడిన మిస్టరీ ..

**పాతపట్నం ఆగస్టు 14 ప్రజా జ్యోతి న్యూస్..** కామానికి దాసోహమైన జీవితాల ముగింపు అంతమేనని మరోసారి రుజువైంది. పాతపట్నంలో సంచలనం సృష్టించిన నల్లి రాజు అనుమానాస్పద మృతి కేసును పోలీసులు చేదించారు... పాతపట్నం మొండిగళ్ళ వీధికి చెందిన నల్లి రాజును అతని భార్య నల్లి మౌనిక, ఆమె ప్రియుడు గుండు ఉదయ్, ఉదయ్ బావమరిది మల్లికార్జును లు కలిసి పథకం ప్రకారం హత్య చేసినట్టు టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు గురువారం మీడియాకు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లి రాజు మౌనికలకు వివాహం జరిగి 8 ఏళ్లు అవుతోంది. వీరికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. పాతపట్నంలోని మాదిగ వీధికి చెందిన గుండు ఉదయ్ కుమార్ తో మౌనికకు అక్రమ సంబంధం ఏర్పడిందని, ఈ సంబంధమే హత్యకు దారి తీసింది అని డిఎస్పి లక్ష్మణరావు వివరించారు. భార్యా అక్రమ సంబంధం విషయం రాజుకు తెలిసి వారిద్దరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని, అందువల్ల రాజుని చంపేసి అడ్డు తొలగించుకోవాలని, ఉదయ్ భార్యకు విడాకులు ఇవ్వాలని నిర్ణయించుకుని హతడురాజు భార్య మౌనిక అను ప్రియుడు ఉండు ఉదయ్ హత్యకు పథకం పన్నారని వెల్లడించారు. ఇందుకోసం ఉదయ్ అతనికి వరుసకు బావమరిది అయిన అదే వీధికి చెందిన మల్లికార్జునరావు సహాయం తీసుకున్నాడని తెలిపారు. ఉదయ్ మౌనికల పథకంలో భాగంగా నిందితుడు ఉదయ్ కొత్త ఫోన్ నెంబర్తో గత రెండు నెలల కాలంగా రాజు తో ఓ అమ్మాయి చేసినట్లు వాట్సప్ లో చాటింగ్ చేశాడని, ఈ చాటింగ్ లో భాగంగా ఏకాంతంగా కలుద్దాం రమ్మని పిలిచినా రాజు వెళ్లలేదని తెలిసిందన్నారు. అలా పని అవ్వకపోయేసరికి మౌనిక ఉదయ్ లు కలిసి రాజును ఇంటిలోనే హతమార్చడానికి రంగం సిద్ధం చేసుకున్నారని వివరించారు. అందులో భాగంగా హతుడు రాజు భార్య మౌనిక నిద్ర మాత్రలు ఇచ్చి రాజు గాఢ నిద్రలోకి వెళ్ళాక అతనిని ఊపిరాడకుండా చేసి చంపాలని నిర్ణయించుకుని మొదటిరోజు నాలుగు నిద్ర మాత్రలను గుండా చేసి అన్నంలో కలిపి పెట్టగా రాజు మత్తులోకి జారుకోవడాన్ని మౌనిక గమనించిందని, వరుసగా రెండో రోజు కూడా (అంటే హత్య జరిగిన రోజు 6/8/2025) న రాత్రి మౌనిక మరో ఆరు నిద్ర మాత్రలను గుండ చేసి రాజుకు అన్నంలో కలిపి పెట్టగా రాజు తీవ్రమైన మత్తులోకి జారుకోగానే మౌనిక తన ప్రియుడు ఉదయ్ ను ఫోన్ చేసి రమ్మని పిలిచిందని డీఎస్పీ లక్ష్మణరావు తెలిపారు. ఆరోజు రాత్రి 11:30 గంటల సమయంలో ఉదయ్, మల్లికార్జున లు ఇద్దరు కలిసి మొండిగోళ్ళ వీధిలో వీధిలైట్లు ఆపేసి మౌనిక ఇంట్లోకి ప్రవేశించారని వెల్లడించారు. తరువాత మౌనిక ,మల్లికార్జున లు రాజు కాళ్లు,చేతులను బలంగా పట్టుకుని ఉండగా ఉదయ్ రాజు చాతి పై కూర్చుని అతని ముఖంపై తలగడ పెట్టి రాజును ఊపిరాడకుండా చేసి చంపినట్లు తమ దర్యాప్తులో తెలిసిందన్నారు. ఆ తర్వాత ఉదయ్ రాజే తాగి పడిపోయినట్లు చేయడం కోసం రాజు బండిని ఒక మద్యం బాటిల్ ని మృతుడు రాజు యొక్క చెప్పులను తీసుకెళ్లి ఎస్సీ వీధి దిగువన పెట్టి వచ్చేసినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందన్నారు. అనంతరం మృతుడు రాజు చేతికి ఉన్న దేవుడు కడియాన్ని తీసేసి అతని జేబులోనే పెట్టి , రాజు కట్టుకున్న లుంగీ ని తీసేసి టీ షర్ట్, షార్ట్ వేసి ఉదయ్ స్కూటీపై రాజు శవాన్ని ఉదయ్, మల్లికార్జున లు ఇద్దరు కలిసి తీసుకెళ్లి ఎస్సీ వీధి దిగువన శవాన్ని పడవేశారని వెల్లడించారు. తర్వాత వీలు ఇరువురు వాళ్ళ ఇళ్లకు వెళ్లిపోయారని, అనంతరం మృతుడు భార్య మౌనిక ఎవరికి అనుమానం రాకుండా ఉండడానికి గాను తన భర్త రాత్రి బయటకు వెళ్లి తిరిగి రాలేదని తన అత్తకు తెలియపరిచి, మృతుడు మొబైల్ ఫోన్ కు పదేపదే ఫోన్ చేసిందన్నారు. మొదటి రోజు మృతుడు రాజు భార్య మౌనిక ఎవరికి అనుమానం రాకుండా పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఏడుపు నటిస్తూ తన భర్త మృతిపై పాతపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు రాజుది హత్యగా నిర్ధారించి దర్యాప్తు ముమ్మరం చేశారు. పోలీసు దర్యాప్తు ముమ్మరంగా జరుగుతుండడంతో విషయం తెలుసుకున్న మౌనిక, ఉదయ్ మల్లికార్జున లు రెవెన్యూ అధికారి వద్ద స్వచ్ఛందంగా లొంగిపోయారని డీఎస్పీ లక్ష్మణరావు మీడియాకు వివరించారు. 13/ 8/ 2025 న సాయంత్రం ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన నాలుగు సెల్ ఫోన్లు ఒక స్కూటీని పాతపట్నం సీఐ రామారావు స్వాధీనం చేసుకున్నారు. కాగా నిద్ర మాత్రలు పర్లాకిమిడి లోని ఓ ఆర్ఎంపీ వద్దనుండి నిందితుడు ఉదయ్ కొని మౌనికకు ఇచ్చినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందని డిఎస్పి లక్ష్మణరావు తెలిపారు. కాగా ఓఆర్ఎంపీ డాక్టర్ నిద్ర మాత్రలు అమ్మడం చట్టరీత్య నేరమని సదరు ఆర్ఎంపీ డాక్టర్ పై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.కేసు దర్యాప్తులోకి క్రియాశీలకంగా వ్యవహరించిన పాతపట్నం సీఐ వి.రామారావు, ఎస్సై బి. లావణ్య , కానిస్టేబుల్స్ పరమేష్, జీవరత్నం లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించినట్లు డీఎస్పీ లక్ష్మణరావు తెలిపారు. పరమేష్, జీవరత్నములకు రివార్డు కూడా గురువారం డీఎస్పీ లక్ష్మణరావు తన చేతుల మీదగా అందజేశారు..

## బాపట్ల జిల్లాలో కొత్త బార్ పాలసీ ఎక్సైజ్ అధికారుల సమావేశం



**బాపట్ల ఆగస్టు 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో బార్ లైసెన్సీదారులతో డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్,ఎక్సైజ్ అధికారి, ఎఫ్ఎసి, బి. వెంకటేశ్వర్లు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025-28 నూతన బార్ పాలసీని అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 17 బార్లకు సంవత్సరానికి 55 లక్షల లైసెన్స్ ఫీజు నిర్ణయించగా, దీన్ని ఆరు విడతల్లో చెల్లించే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. అలాగే బార్ పని వేళలను ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు గంట అదనంగా పొడిగించినట్లు తెలిపారు. లైసెన్సీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డ్రాలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.

## వరుపుల రాజా జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**కాకినాడ ఆగస్టు 14 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా స్వర్గీయ వరుపుల రాజా 50 వ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేశారు.ముందుగా పెదశంకర్లపూడిలో వరుపుల రాజా ఘాట్ వద్ద కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఘన నివాళులు అర్పించారు.నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షుడు అడపా జగదీష్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడులో ఉన్న రాజా విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రత్తిపాడు లయన్స్ క్లబ్లో నియోజకవర్గ కూటమి నాయకులు దివంగత వరుపుల రాజా చిత్ర పటానికి ఘన నివాళు లర్పించారు.అనంతరం రాజన్న అభిమానులు,కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రారంభించారు.ఈ మెగా రక్తదాన శిబిరంలో వరుపుల రాజా తనయ సత్య మాధురితో పాటు పలువురు కూటమి నాయకులు రక్తదానం చేసారు.అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న ప్రతి పాఠశాలకు రాజా జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఫ్యాన్లు గ్లాసులు పుస్తకాలు బహుకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మెగా రక్తదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేసి విజయవంతం చేసిన రాజన్న అభిమానులకు, కూటమి శ్రేణులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెళ్ల రాజేష్,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ,ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,గంటిమల్ల రాజ్యలక్ష్మి,కూటమి నాయకులు యాళ్ల జగదీష్,జ్యోతుల పెదబాబు, అలమండ చలమయ్య, వరుపుల రామకృష్ణ,పర్వత సురేష్, గొంతిన సురేష్,అంబటి బుజ్జి, మంతెన వెంకటరమణ, ఇళ్ల అప్పారావు,లొండ లోవరాజు,వెలుగుల నాని,బొదిరెడ్డి గోపి ,మూది నారాయణస్వామి, పంచాది వీరబాబు,బుద్ధ సూర్యప్రకాష్ బుద్ద ఈశ్వరరావు ,బస్వా ప్రసాద్, మైరాల కనకారావు,దాసం శేషారావు,పెంటకోట మోహన్, చిక్కాల లక్ష్మణరావ ు,గాబు సుభాష్, కరణం సుబ్రహ్మణ్యం, పలివెల శ్రీనివాస్,సాదనాల లక్ష్మిబాబు,నిమ్మల రాంబాబు, మాగాపు వీరబాబు, బొల్లు చిన్నోడు, కటారి దుర్గా మల్లేశ్వర సాగర్, రామకుర్తి కామేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఒంగోలు లో రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు యువకులు తరలిరండి

**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు ఆగస్టు 14** బందెల నాసర్ జి, బి గిడ్డయ్య ఆగస్టు 23 నుండి 25 వరకు ఒంగోలు పట్టణంలో జరిగే సిపిఐ 28 రాష్ట్ర మహాసభలకి కర్నూలు జిల్లా నుండి విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జి సిపిఐ జిల్లా కార్యదర్శి బిగిడ్డయ్య లు పిలుపునిచ్చారు గురువారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్, బేవర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు సోమన్న అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న బందెల నాసర్ జి గిడ్డయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయడంలో, కొత్తగా ఏర్పడిన మెడికల్ కాలేజీలు పూర్తి చేయడంలో ద్వంద వైఖరి వ్యవహరిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారని, అదేవిధంగా నిరుద్యోగ యువతకు రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా ప్రతినెలా 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని , వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత వాలంటీర్లను కొనసాగించలేమని మాట మార్చి చెప్పడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టడానికి ఒంగోలులో జరుగుతున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి ఉపయోగపడుతుందని కావున ఈ మహాసభల కి కర్నూలు జిల్లా నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు యువతీ, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ఎస్ మునెప్ప, ఎన్ లెనిన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉన్నాయని ముఖ్యంగా రాష్ట్రంలో అవినీతి పేరుకుపోయిందని వీటి పైన విద్యార్థులు



యువకులు పోరుబాట సాగించడానికి ఒంగోలులో జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయి కావున ఆగస్టు 23వ తేదీన ఒంగోలులో జరిగే యంగ్ కమ్యూనిస్టు ర్యాలీలో విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, కె శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష, జిల్లా ఆఫీస్ బేరర్స్ , రంగస్వామి, శరత్ కుమార్, వీరేసు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన సచివాలయం ఏఎన్ఎం లకు సన్మాన సభ

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్. భాగ్యలక్ష్మి గారి ఆధ్వర్యంలో

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 14 వెల్దుర్తి మండలం** గోవర్ధనగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున గోవర్ధనగిరి కే వెంకటేశ్వరమ్మ, గోవర్ధనగిరి 2 శారద, బింగు దొడ్డి మహేశ్వరమ్మ, లక్ష్మీనగరం వెంకటేశ్వరమ్మ, శ్రీరంగాపురం. భారతి బదిలీపై వెళ్తున్న వీళ్లకు వైద్యాధికారులు. శ్రీధర్ రెడ్డి, . నవీన్ కుమార్ సమక్షంలో మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి గార్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వీళ్ళ స్థానంలో బదిలీపై వచ్చిన లకు స్వాగతం పలుకుతూ సన్మాన సభ జరిగినది ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొని విజయవంతం చేశారు



## బిజినెస్

### ఓన్లీ పేరుతో యాప్‌ను ప్రారంభించిన ర్యాపిడో




బైక్ టాక్సీ ప్లాట్‌ఫామ్ ర్యాపిడో ఫుడ్ డెలివరీ రంగంలోకి ప్రవేశించింది. ప్రస్తుతం రైడ్ సేవలు అందిస్తున్న ర్యాపిడో యాప్, వ్యాపార విస్తరణలో భాగంగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ రంగంలోకి అడుగుపెట్టింది. ఇందుకోసం 'ఓన్లీ' పేరుతో ఒక యాప్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం బెంగళూరులో ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ నేపథ్యంలో వావ్, ఈట్ ఫిట్, క్రిస్పీ, క్రీం వంటి బ్రాండ్లతో ర్యాపిడో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఫ్లాట్‌ఫామ్‌పై చాలా వరకు ఆహార పదార్థాల ధరలు రూ.150 లోపే ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో జొమాటో, స్విగ్గీ ఫ్లాట్‌ఫామ్‌లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ విభాగంలో గట్టి పోటీ ఇచ్చేందుకు ర్యాపిడో సిద్ధమైంది. రెస్టారెంట్ల నుంచి కేవలం 8-15 శాతం కమీషన్ మాత్రమే వసూలు చేయడం ద్వారా ఈ రంగంలో రాణించాలని ర్యాపిడో భావిస్తోంది.2015లో బైక్ ట్యాక్సీ ప్లాట్‌ఫామ్‌గా తన కార్యకలాపాలు ప్రారంభించిన ర్యాపిడో, ఒక దశాబ్ద కాలంలోనే దేశంలో రైడ్ షేరింగ్ రంగంలో రెండవ స్థానాన్ని ఆక్రమించింది. 500కు పైగా నగరాల్లో ర్యాపిడో సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే తన బైక్ సేవలను ఉపయోగించి వ్యక్తిగత రెస్టారెంట్లకు డెలివరీ సేవలను ర్యాపిడో అందిస్తోంది.

### ఇకపై 4 గంటల్లో చెక్కుల క్లియరెన్స్




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లకు భారీ గుడ్ న్యూస్ తెలిపింది. చెక్కుల క్లియరెన్స్ సమయాన్ని రెండు రోజుల నుంచి కేవలం 4 గంటలకు తగ్గిస్తూ కొత్త విధానాన్ని ప్రవేశపెడుతోంది. చెక్ ట్రంకేషన్ సిస్టమ్‌ను బ్యాచ్ ప్రాసెసింగ్ నుంచి ఆల్వేస్ క్లియరింగ్, 'ఆన్-రియలైజేషన్-సెటిల్‌మెంట్' విధానానికి మార్చనుంది. ఈ కొత్త విధానం రెండు దశల్లో అమలు కానున్నట్టు పేర్కొంది. మొదటి దశ(అక్టోబర్ 4, 2025 - జనవరి 2, 2026)లో ఉదయం 10:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఒకే ప్రెజెంటేషన్ సెషన్ ఉంటుంది.బ్యాంక్ బ్రాంచ్‌లకు వచ్చిన చెక్కులను వెంటనే స్కాన్ చేసి క్లియరింగ్ హౌస్‌కు పంపాలి. డ్రా కావాల్సిన చెక్కులను బ్యాంకులు సాయంత్రం 7:00 గంటలలోపు ఆమోదించాలి లేదా తిరస్కరించాలి. లేకపోతే అవి ఆమోదించబడినట్లు భావించి సెటిల్‌మెంట్‌కు చేర్చబడతాయి. రెండవ దశ(జనవరి 3, 2026)లో చెక్కుల గడువు సమయం ౦౦3 గంటలకు మారుతుంది. అనగా ఉదయం 10:00 నుంచి 11:00 గంటల మధ్య వచ్చిన చెక్కులను మధ్యాహ్నం 2:00 గంటలలోపు ఆమోదించాలి లేదా తిరస్కరించాలి. సెటిల్‌మెంట్ పూర్తయిన తర్వాత, క్లియరింగ్ హౌస్ ఆమోదం/తిరస్కరణ సమాచారాన్ని ప్రెజెంటింగ్ బ్యాంక్‌కు పంపుతుంది. ప్రెజెంటింగ్ బ్యాంక్ ఈ సమాచారాన్ని ప్రాసెస్ చేసి, ఒక గంటలోపు కస్టమర్‌కు విడుదల చేయాలి. చెక్కుల క్లియరెన్స్ సామర్థ్యాన్ని మరింత పెంచడం, సెటిల్‌మెంట్ రిస్క్‌ను తగ్గించడమే లక్ష్యంగా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మార్పుల గురించి బ్యాంకులు తమ కస్టమర్లకు అవగాహన కల్పించాలని =దీ× ఆదేశించింది.

# వెండి నగలు కొంటున్నారా..
# ఒకటో తేదీ నుంచి కొత్త రూల్స్



భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా మహిళలు బంగారు ఆభరణాలు ధరిస్తారు. బంగారం తర్వాత ఆ స్థానాన్ని వెండి భర్తీ చేస్తోంది. బంగారంతో పాటు వెండి నగలు సైతం ధరిస్తుంటారు. అయితే, బంగారం మాదిరిగానే వెండికి సైతం నిబంధనలు అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు వెండి ఆభరణాలకు సైతం హాల్ మార్కింగ్ తప్పనిసరి చేసే కొత్త రూల్స్ అమలు చేయనుందని పలు నివేదికలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 1, 2025 నుంచి వెండి నగలకు హాల్ మార్కింగ్ ఉండే విధానం అమలులోకి తీసుకురాబోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ఇది ఇప్పటికే బంగారానికి అమలు చేసిన విధానం మాదిరిగా ఉంటుందని సమాచారం. భారతీయ ప్రామాణిక బ్యూరో ప్రకారం వెండి నగలకు 900, 800, 835, 925, 970, 990 అనే ఆరు రకాల ప్యూరిటీ స్థాయిలను నిర్ధారించనున్నారు. వెండి ఆభరణాల స్వచ్ఛతను బట్టి ప్రత్యేకంగా ఉండే 6 అంకెల హాల్ మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ జారీ చేయనున్నారు. ప్రతి నగపై ఈ హాల్ మార్క్ ముద్రిస్తారు. ఈ కొత్త విధానం ప్రస్తుతం అమలవుతున్న హాల్ మార్కింగ్ విధానాన్ని భర్తీ చేయనుంది. కేంద్ర ప్రభుత్వం బంగారం హాల్ మార్కింగ్‌ను తప్పనిసరి చేస్తూ 2021లో ఆదేశాలు జారీ చేసింది. హాల్ మార్కింగ్ అంటే విలువైన లోహాల ఆభరణాలలో లోహపు స్వచ్ఛతను తెలియజేస్తుంది. స్వచ్ఛతను అధికారికంగా నమోదు చేసే ఒక ప్రత్యేక ప్రక్రియ. భారత్‌లో బీఐఎస్ హాల్ మార్కింగ్ అనేది ఆభరణాలు చట్టబద్ధమైన స్వచ్ఛత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది. సెప్టెంబర్ 1, 2025 నుంచి వెండి ఆభరణాలకు హాల్ మార్కింగ్ స్వచ్ఛందం కానుంది. బంగారానికి అమలు చేసిన మాదిరిగానే ఉంటుంది. ప్రతి నగపై 6 అంకెలతో కూడిన ఎఖ×ఞ నంబర్ ముద్రిస్తారు. దాని ద్వారా ఆ నగ స్వచ్ఛత తెలుసుకోవచ్చు. కొనుగోలుదారులు బీఐఎస్ కేర్ యాప్‌లో వెరిఫై ఎఖ×ఞ ఫీచర్ ద్వారా ఆభరణాల స్వచ్ఛతను తనిఖీ చేయవచ్చు. దీంతో హాల్ మార్క్ లేని, నకిలీ, కల్తీ ఉత్పత్తుల నుంచి రక్షణ పొందవచ్చు. బంగారం నగలకు 999, 970 అంటూ ప్యూరిటీ నిర్ధరిస్తారు. బంగారు ఆభరణాలు తయారు చేసిన తర్వాత కచ్చితంగా హాల్ మార్క్ ముద్రించాల్సి ఉంటుంది. కొనుగోలు చేసే ముందు ఈ హాల్ మార్క్ తనిఖీ చేయాలి. దానిపైనే నగకు సంబంధించిన పూర్తి వివరాలు ఉంటాయి. ప్రత్యేకమైన నంబర్ సాయంతో తనిఖీ చేయవచ్చు.

## ఇప్పుడే అమెరికా టారిఫ్ ప్రభావం
# అంచనా వేయడం తొందరపాటే

భారత దిగుమతులపై అమెరికా 50 శాతం సుంకం ప్రకటించిన తర్వాత భారత ఆర్థికవ్యవస్థ పడే ప్రభావం గురించి ఇప్పుడే ఓ అంచనాకు రాలేమని ప్రధాన ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్ అన్నారు.బుధవారం ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. భారత జీడీపీ వృద్ధిపై సుంకాల ప్రభావాన్ని అంచనా వేయడం తొందరపాటు అవుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక వృద్ధి 6.3 శాతం నుంచి 6.8 శాతం వరకు ఉంటుందని ఆయన అంచనా వేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వృద్ధి రేటు నెమ్మదిస్తుందనే సంకేతాలేమీ కనిపించడం లేదన్నారు. రాజకీయ స్థిరత్వం, స్టాక్ మార్కెట్లో ఉన్న అవకాశాలు, శ్రామిక శక్తి, కొనసాగుతున్న వృద్ధి నేపథ్యంలో దేశం జీడీపీకి వచ్చిన ప్రమాదమేమీ లేదని, అంతకుముందు ఈ పరిస్థితులు తయారీ సంస్థలను ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉన్నాయని నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ(ఏఐ), సెమీకండక్టర్ల రంగాల్లో భారత్ పోటీ పడాలని భావిస్తోందని, అందుకు తగిన చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో అమెరికా సుంకాల ప్రభావం ఎంతమేరకు ఉంటుందనే విషయంపై స్పష్టతకు సమయం పడుతుంది. ఇతర ప్రధాన ఆర్థికవ్యవస్థల మాదిరిగానే, భారత్ కూడా తన జాతీయ ప్రయోజనాలను, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాగా, ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికా 25 శాతం సుంకాన్ని అమలు చేస్తోంది. రష్యా చమురు కొనుటున్న కారణంగా డొనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు



సుంకం మరో 25 శాతం ఆగష్టు 27 నుంచి వర్తించనుంది.

# టీమిండియా మాతో ఆడకపోవడమే మంచిది..
# ఆడితే ఆ చావుదెబ్బను ఊహించలేము: పాక్ మాజీ

## స్పోర్ట్స్

పాకిస్తాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ఇటీవల The Game Plan అనే యూట్యూబ్ ఛానల్‌తో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భారత్ తమతో ఆడకపోతేనే మంచిదని అభిప్రాయపడ్డాడు. ఇటీవల వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో భారత్ తమతో మ్యాచ్‌లను ఎలాగైతే బాయ్‌కాట్ చేసిందో ఆసియా కప్‌లోనూ అలాగే చేస్తే బాగుంటుందని అన్నాడు. ఒకవేళ భారత్ ఆసియా కప్‌లో తమతో మ్యాచ్‌లు ఆడేందుకు ముందుకు వస్తే మాత్రం వారు కొట్టే చావుదెబ్బను ఊహించలేమని తెలిపాడు. ఇలా జరగకూడదని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. బాసిత్ అలీ చేసిన ఈ వ్యాఖ్యలు పాక్ అభిమానులకు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. బాసిత్ వ్యాఖ్యలపై పాక్ మీడియా కూడా దుమ్మెత్తిపోస్తుంది. మరోవైపు భారత అభిమానులు మాత్రం బాసిత్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నారు. కరెక్ట్‌గా చెప్పాడంటూ సోషల్‌మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. తాజాగా పాక్ విండీస్ చేతిలో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న తర్వాత బాసిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. విండీస్‌తో జరిగిన చివరి వన్డేలో పాక్ 92 పరుగులకే ఆలౌటై, 202 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ఈ ఓటమితో పాక్ విండీస్‌కు 35 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్‌ను కోల్పోయింది. ఈ ఓటమి తర్వాత బాసిత్ అలీ పాక్ జట్టుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇలాంటి జట్టుతో భారత్ లాంటి పటిష్ట జట్టును ఎప్పుడు ఓడించాలంటూ కామెంట్లు చేశాడు. కాగా, యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్లో జరిగే ఆసియా కప్-2025లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ సెప్టెంబర్ 14న జరగనుంది. ఈ టోర్నీలో ఇరు జట్ల మధ్య మరిన్ని మ్యాచ్‌లు జరిగే ఆస్కారం? కూడా ఉంది. దీనికి ముందు పాక్‌తో ఆడేందుకు భారత ప్రభుత్వం సమ్మతించాలి. పాక్‌తో ఆడే విషయమై భారత క్రీడాభిమానులు, క్రికెట్ విశ్లేషకులు, మాజీలు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు క్రికెట్ వేరు, దేశ సమస్య వేరని అంటుంటే.. మరికొందరు మాత్రం నీచ బుద్ధి ఉన్న పాక్‌తో క్రికెటే కాకుండా ఏ ఆట ఆడకూడదని భీష్మించుకూర్చున్నారు.




### పదిహేడేళ్లకే తొలి శతకం..
### చిరస్మరణీయ బ్యాటింగ్‌తో ఓటమిని తప్పించాడిలా..!



వరల్డ్ క్రికెట్‌లో దిగ్గజ ఆటగాళ్లు ఎందరున్నా.. సచిన్ టెండూల్కర్ పేరు ఒక బ్రాండ్. దాదాపు మూడు దశాబ్దాలు తనదైన కవర్ డ్రైవ్స్, అప్పర్ కట్ షాట్లతో అభిమానులు అలరించాడీ దిగ్గం. కోహ్లీ, రోహిత్.. గిల్ తరం కుర్రాళ్లకు స్ఫూర్తిగా మారిన అతడి ఆటకు ఫిదా అవ్వని వారుండరంటే అతిశయోక్తి కాదు. భారత క్రికెట్‌పై చెరగని ముద్రవేసిన సచిన్.. సరిగ్గా ఇదే రోజు అంతర్జాతీయ క్రికెట్‌లో మొదటి శతకం సాధించాడు. ప్రపంచ క్రికెట్‌ను శాసించిన వీరుడి ఆగమనాన్ని చాటిన ఆ సెంచరీకి 35 ఏళ్లు అవుతోంది. భారత జట్టు 1990లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆగస్టు 14న ఇంగ్లండ్ మేటి బౌలర్లను ఎదుర్కొంటూ నాలుగో ఇన్నింగ్స్‌లో పదిహేడేళ్ల సచిన్ విశ్వరూపం చూపించాడు. రవి శాస్త్రి, నవ్‌జోత్ సిద్ధూ, కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ వంటి స్టార్ ఆటగాళ్లు విఫలమైన చోట.. జట్టును ఆదుకునేందుకు కంకణం కట్టుకున్నాడీ ముంబైకర్. 35 పరుగులకే 2 వికెట్లు.. ఆపై 109 వద్ద వరుసగా రెండు వికెట్లు పడడంతో టీమిండియా ఓటమి ఖాయమనుకున్నారంతా. కానీ, తొలి ఇన్నింగ్స్‌లో 68 పరుగులతో మెరిసిన సచిన్.. అదే ఉత్సాహంతో అసమాన పోరాటపటిమతో క్రీజులో పాతుకుపోయాడు. డెవాన్ మాల్కొల్మ్, అంగుస్ ఫ్రేజర్, ఎడ్డీ హెమ్మింగ్స్ మైక్ ఆర్థర్టన్‌తో కూడిన పటిష్టమైన ఇంగ్లండ్ బౌలింగ్ దళాన్ని దీటుగా ఎదుర్కొన్నాడు. కపిల్ దేవ్(26), మనోజ్ ప్రభాక(67 నాటౌట్)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సచిన్ ఈక్రమంలోనే కెరీర్లో తొలి శతకం నమోదు చేశాడు. 189 బంతుల్లో17 ఫోర్లతో 119 రన్స్ కొట్టి మ్యాచ్ డ్రాగా ముగిసేలా చూశాడు. టీనేజ్ నుంచే జట్టుకోసం నేనున్నా అనే ధోరణితో ఆడిన సచిన్ పేరు, ప్రతిష్టలు వచ్చాక కూడా అదే వైఖరితో ఉండేవాడు. నూనూగు మీసాల వయసులోనే క్రికెట్‌లో ఎన్నో సంచలనాలు సృష్టించాడు టెండూల్కర్. అన్న అజిత్ ప్రోత్సాహంతో.. గురువు అచ్రేకర్ శిక్షణలో రాటుదేలిన సచిన్ యావత్ భారతం గర్వించదగ్గ క్రికెటర్‌గా అవతరించాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో రికార్డు స్కోర్ (1,5921).. వన్డేల్లో తొలి ద్విశతకం (2009లో దక్షిణాఫ్రికాపై).. ప్రపంచ కప్‌లో అత్యధిక సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. ఇలా మాస్టర్ బ్లాస్టర్ ఘనతలకు ఇలాంటి కొలమానాలు చాలానే. భారత జట్టు అద్భుత విజయాల్లో భాగమైన సచిన్.. 2011 వన్డే వరల్డ్ కప్ విక్టరీతో తన ఐసీసీ ట్రోఫీ కలను సాకారం చేసుకున్నాడు. అనంతరం రెండేళ్లకు .. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఈ దిగ్గజ ప్లేయర్ ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున తన మెరుపులతో అలరించాడు. ఆపై.. ముంబై మెంటార్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఆదే జట్టు తరఫున అర్జున్ టెండూల్కర్ 2024లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. దాంతో, ఐపీఎల్‌లో ఒకే జట్టుకు ఆడిన మొదటి తండ్రీకొడుకులుగా రికార్డు నెలకొల్పారిద్దరూ.

## జపాన్‌లో టీమిండియా కెప్టెన్..
## ఆకస్మిక పర్యటనపై అనుమానాలు..?

ఆసియా కప్-2025 కోసం భారత జట్టును మరో రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. అంతా సజావుగా సాగితే ఒకటి రెండు మార్పులు మినహా అంతా అనుకుంటున్న జట్టే యూఏఈకి (ఆసియా కప్ వేదిక) వెళ్లనుంది. ఈ పరిస్థితుల్లో రెవ్‌స్పోర్ట్స్ అనే ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్‌కు చెందిన రోహిత్ జుగ్లన్ అనే జర్నలిస్ట్ బాంబును పేల్చాడు. ఆసియా కప్ సెలెక్షన్‌కు ముందు టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జపాన్‌లో ఉన్నాడని సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. స్కై జపాన్‌ను ఎందుకు వెళ్లాడో చెప్పని జుగ్లన్.. అతను ఆసియా కప్ ఆడతాడా లేదా అన్న అనుమానులు మాత్రం వ్యక్తం చేశాడు. టీమిండియాను బీసీసీఐ కార్యకలాపాలను దగ్గర ఫాలో? అయ్యే జుగ్లన్ ఈ పోస్ట్ చేయడంతో టీమిండియాలో ఏదో జరుగుతుందని అభిమానులు చర్చించుకుంటున్నారు. అసలే గత కొద్ది రోజులుగా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌నే భారత టీ20 కెప్టెన్‌గానూ నియమించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. చాలా మంది మాజీలు కూడా ఈ వాదనను సమర్థిస్తున్నారు. గిల్ టెస్ట్ కెప్టెన్‌గా తన తొలి పర్యటనలోనే (ఇంగ్లండ్) విజయవంతం కావడంతో అతనికి మద్దతు పెరిగింది. ఈ పరిస్థితుల్లో స్కై విదేశాలకు వెళ్లడం అనుమానాలకు తావిస్తుంది. వాస్తవంగా మేజర్ టోర్నీలకు జట్టు ఎంపిక సమయంలో కెప్టెన్లు కూడా సెలెక్టర్లతో డిస్కషన్స్‌లో పాల్గొంటారు. అయితే స్కై కెప్టెన్ అయినప్పటి నుంచి ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ కనిపించలేదు. బీసీసీఐ పెద్దలు స్కైను తాత్కాలిక కెప్టెన్ అనుకున్నారో ఏమో కానీ అతనికి అంత సీన్ ఇవ్వలేదు. స్కై కూడా వరుస విజయాలు సాధించినా ఎప్పుడూ కెప్టెన్‌లా(ఆఫ్ ద ఫీల్డ్) ప్రవర్తించలేదు. తాజా పరిస్థితులను బట్టి చూస్తే స్కై కెప్టెన్సీకి కాలం చెల్లినట్లు కనిపిస్తుంది. ఆసియా కప్‌కు గిల్‌నే కెప్టెన్‌గా ఎంపిక? చేసి, స్కైను సాధారణ ఆటగాడిగా కొనసాగమని చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇది తెలిసే స్కై ఆసియా కప్ నుంచి తప్పుకోవాలని చూస్తున్నట్లు వినికిడి. గిల్‌ను కొందరు బీసీసీఐ పెద్దలు ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా ప్రమోట్ చేస్తున్నట్లు తెలుస్తుంది. రోహిత్ రిటైరయ్యాక వన్డే పగ్గాలు కూడా గిల్‌కేనని సంకేతాలు అందాయి. మిగిలింది టీ20 కెప్టెన్సీ. దీన్ని కూడా గిల్‌కే కట్టబెడితే ఓ పని అయిపోతుందని బీసీసీఐలో ఓ కోటరీ యత్నిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో స్కై బలపశువు కావచ్చు.





## కూలీ వచ్చేది ఆ ఓటీటీలోనే.. ఎన్ని కోట్లకు దక్కించుకున్నారంటే?

రజనీకాంత్ హీరోగా నటించిన కూలీ సినిమాకు భారీగా ప్రమోషన్లు చేశారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాగార్జున తొలిసారి విలన్‌గా నటించడం.. ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషించడంతో ఈ మల్టీస్టారర్ మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుందని అంతా ఊహించారు. కానీ అందరి అంచనాలు తలకిందులయ్యాయి. ఆగస్టు 14న విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వస్తోంది.

ఓటీటీ వివరాలు

ఇకపోతే ఈ సినిమా డిజటల్ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. దాదాపు రూ.120 కోట్లకు ఈ హక్కుల్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. థియేటర్లో రిలీజైన ఎనిమిది వారాల తర్వాతే కూలీ ఓటీటీలోకి రానుంది. అయితే సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకుందంటే మాత్రం ఇంకా ముందే ఓటీటీలోకి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.

## ప్రశాంత్ వర్మ క్రేజీ ప్లాన్.. ఈ అమ్మడితో సూపర్ ఉమెన్ సినిమా



ప్రశాంత్ వర్మ.. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కువగా వినిపిస్తుంది. ఈ యంగ్ డైరెక్టర్ తెరకెక్కించే సినిమాలకు మంచి క్రేజ్ ఉంది. అ అనే సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు ప్రశాంత్ వర్మ. డిఫరెంట్ కంటెంట్ తో సినిమాలు తెరకెక్కిస్తూ హిట్స్ అందుకుంటున్నాడు ఈ కుర్రదర్శకుడు. అ సినిమా తర్వాత రాజశేఖర్ హీరోగా కల్కి అనే సినిమా తెరకెక్కించాడు. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అలాగే 2021లో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాతో హిట్ అందుకున్నాడు. ఈ సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా రాణించిన తేజ హీరోగా మారి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇక తమన్నా ప్రధాన పాత్రలో దట్ ఈజ్ మహాలక్ష్మి అనే సినిమా చేశాడు. కానీ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాలేదు.

ఇక ఈ ఏడాది హనుమాన్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నాడు. చిన్న సినిమాగా ఎలాంటి అంచనాలను లేకుండా వచ్చిన హనుమాన్ సినిమా ఏకంగా మూడు వందల కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాతో తేజ సజ్జ కూడా మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. హనుమంతుడి నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించాడు ప్రశాంత్ వర్మ. ఇక ఇప్పుడు జై హనుమాన్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జై హనుమాన్ సినిమాతో హనుమంతుడి పాత్రలో కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటిస్తున్నాడు. ఇటీవలే ఆయనకు సంబందించిన పోస్టర్ ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ పేరుతో మరికొన్ని సినిమాలను కూడా తెరకెక్కించనున్నాడు ఈ యంగ్ డైరెక్టర్. కాగా వాటిలో ఓ సూపర్ ఉమెన్ సినిమా కూడా ఉండనుంది. ఆ సినిమాలో హీరోయిన్ గా ఓ హాట్ బ్యూటీ నటిస్తుంది. ఆమె పేరు జ్ఞానేశ్వరి . ఈ అమ్మడు మిస్టర్ అండ్ మిస్, ఏమి సేతుర లింగ, మంత్ ఆఫ్ మధు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడిని ప్రధాన పాత్రలో పెట్టి ప్రశాంత్ వర్మ ఓ సూపర్ ఉమెన్ సినిమా చేస్తున్నాడు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్నీ తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఈ హాట్ బ్యూటీ ఫోటోలకుకుర్రకారు ఫిదా అవుతున్నారు.

## కిక్కిచ్చిన ఇస్మార్ట్ బ్యూటీ డ్యాన్స్‌తోను ఇరగదీసిందిగా!



తెలుగు ఇండస్ట్రీలో తనదైన అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్ ప్రస్తుతం మళ్లీ హీరోయిన్‌గా బిజీ అవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. 2018లో సుధీర్ బాబు సరసన నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన నభా, ఆ సినిమాతో ఆశించినంత గుర్తింపు పొందలేకపోయినా 'ఇస్మార్ట్ శంకర్' ద్వారా తెలుగులో స్టార్‌డమ్ దక్కించుకుంది. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ మాస్ ఎంటర్టైనర్‌లో నభా గ్లామర్ షోతో పాటు నటనలోనూ మెరిసింది. ఆ తర్వాత 'డిస్కో రాజా', 'అదుగో', 'సోలో బ్రతుకే సో బెటర్', 'అల్లుడు అదుర్స్', 'మ్యాస్ట్రో' వంటి సినిమాల్లో నటించినా%ౌ% అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. ఈ సమయంలోనే ఈ అమ్మడు రోడ్డు ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ చెప్పాల్సి వచ్చింది. అయితే ఇప్పుడామె పూర్తిగా కోలుకొని మళ్లీ కెరీర్‌ను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు నిఖిల్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తోంది. కానీ ప్రస్తుతం ఆ సినిమా తప్ప నభా చేతిలో కొత్త ప్రాజెక్ట్ లేదు. ఇటీవల నభా తన యాక్సిడెంట్, ఫిట్‌నెస్ జర్నీ గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. "యాక్సిడెంట్ తర్వాత వర్కౌట్స్ చేయడం నా జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. ఆ సమయంలోనే నా శరీరంపై మరింత అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్‌సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్‌లో చాలా ఎంజాయ్ చేస్తున్నాను. యాక్సిడెంట్‌కి ముందు హీరోయిన్‌ని కాబట్టి ఏదోలా వర్కౌట్స్ చేసేదాన్ని. కానీ ఇప్పుడు ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల నా ఆలోచన పూర్తిగా మారిపోయింది" అని తెలిపింది.

ఇప్పటికే సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫొటోషూట్‌లతో రచ్చ చేస్తున్న నభా, మళ్లీ దర్శక నిర్మాతల దృష్టిలో పడేందుకు తీవ్రంగా కష్టపడుతోందనే చెప్పాలి. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో బ్లాక్ డ్రెస్ ధరించి కేక పెట్టించే విధంగా కనిపించి అలరించింది. మళ్లీ ఈ వీడియోని రీ పోస్ట్ చేశాను.. ఎందుకంటే ఈ రోజు కూలీ డే అంటూ కామెంట్ పెట్టింది. వీడియోలో నభా తన లుక్‌తోనే కాకుండా డ్యాన్స్‌తోను మైమరిపించింది అని చెప్పాలి.



## 'సితారే జమీన్ పర్' మూవీ ఆఫర్.. రెండు రోజులు మాత్రమే

బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. యూట్యూబ్‌లో రన్ అవుతున్న ఈ సినిమాను చూడాలంటూ రూ. 100 చెల్లించాల్సి ఉంది. పే-పర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం రెంట్ తాజాగా తగ్గించారు. థియేటర్‌లో ప్రదర్శన అనంతరం నేరుగా యూట్యూబ్‌లోనే ఈ మూవీని ఆయన విడుదల చేశారు. హిందీతో పాటు తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం వంటి భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉంది. ఇండిపెండెన్స్ డే కానుకగా సితారే జమీన్ పర్ సినిమాను కేవలం రూ. 50లకే చూడొచ్చని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ చిత్రాన్ని చూడాలని ఆసక్తి ఉంటే యూట్యూబ్‌లో కేవలం రూ. 50 చెల్లిస్తే సరిపోతుంది. అయితే, ఈ ఆఫర్ కేవలం ఆగష్టు 15 నుంచి 17 వరకు మాత్రమే ఉంటుంది. ఇదే విషయాన్ని చెబుతూ ఆమిర్ ఖాన్ ఒక వీడియో విడుదల చేశారు. ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ కామెడీ డ్రామా మూవీ జూన్ 20న థియేటర్లలో విడుదలై మంచి విజయం సాధించింది. ఈ చిత్రం గురించి మహేశ్‌బాబు ప్రశంసలు కురిపించారు. సితారే జమీన్ పర్ అందరి మనసులు దోచుకుంటోందని ఆయన అన్నారు. ఈ మూవీ మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది. అలాగే చప్పట్లు కొట్టేలా చేస్తుందని చెప్పారు. ఈ సినిమా చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారని ఆయన అన్నారు. సితారే జమీన్ పర్ మూవీలో ఆమిర్ ఖాన్, జెనీలియా జంటగా నటించారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ నిర్మించారు. ఈ చిత్రంలో ఆరోష్ దత్తా, గోపీకృష్ణ వర్మ, సంవిత్ దేశాయ్, వేదాంత్ శర్మ, ఆయుష్ భన్సాలీ, ఆశిష్ పెండ్సే, రిషి షహానీ, రిషబ్‌జైన్ , నమన్ మిశ్రా, సిమ్రాన్ మంగేష్కర్ వంటి వారు కీలకపాత్రల్లో నటించారు.


# 200 అడుగుల త్రివర్ణ పతాకంతో 3000 మంది విద్యార్థులతో భారీ యాత్ర.





**పాతపట్నం ఆగస్టు 14 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండలం లో హర్ ఘర్ తిరంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర కార్యక్రమంఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని హాజరయ్యారు. తిరంగా యాత్రలో పాతపట్నం విద్యార్థులు మాజీ సైనికులు, ఎన్.సి.సి,సంఘ్ పరివార్ క్షేత్రాలు నాయకులు ,సుమారుగా 3000 మందితో విద్యార్థులు జాతీయనాయకుల వేశాదారనతో, 200 అడుగుల జాతీయ జెండాతో భారీ తిరంగా యాత్ర చేపట్టడం జరిగింది. కార్యక్రమం అనంతరం దేశనాయకుల విగ్రహాలకు పూల మాలతో ఘననివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో పాతపట్నం నియోజకవర్గం నాయకులు మండల అధ్యక్షుడు పడాల షణ్ముఖరావు, పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్ రెడ్డి , పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు, పూర్వ నియోజకవర్గం ఇంచార్జ్ సలాన శరత్ ,విజయలక్ష్మి , మండల ప్రధాన కార్యదర్శి బాబురావు, శ్రీధర్, వెంకట కృష్ణ, దుర్గాప్రసాద్, కృష్ణారావు, నాయకులు, కార్యకర్తలు,స్కూల్స్ యాజమాన్యం, సంఘ్ పరివార్ క్షేత్రాలు, ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు...

# పంద్రాగస్టు పండుగ కు సర్వం సిద్ధం


**ఆగస్టు 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ముస్తాబైన పోలీస్ పరేడ్ మైదానం విద్యుత్ దీప కాంతులతో మెరిసిపోతున్న కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి నారాయణ. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అలాగే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అద్దం పడుతూ శకటాలను ప్రదర్శించనున్నారు. విశిష్ట సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి నారాయణ చేతుల మీదుగా పురస్కారాలు అందించనున్నారు. వీఐపీలు, అవార్డు గ్రహీతలు, మీడియా, విద్యార్థులు కూర్చునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తదుపరి విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కలెక్టరేట్ తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లు ఎప్పటికప్పుడు జాయింట్ కలెక్టర్ కార్తీక్ పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖల అధికారులు అన్ని ముందస్తు చర్యలు చేపట్టారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తాగునీరు, శానిటేషన్, మరుగుదొడ్లు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఏ ఒక్కరికి కూడా ఇబ్బందులు లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

## శ్రీ శ్రీ శ్రీ కోదండరామస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నూతన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు కి ఘన సన్మానం



**బద్వేల్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కోదండరామస్వామి దేవస్థానం అధ్యక్షులు పేర్ల జనార్ధన్ ఉపాధ్యక్షులు తులసి సుబ్రహ్మణ్యం సెక్రెటరీ నాగేశ్వరరావు రావు శ్రీరాములు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారి శాలకు నూతనంగా ఎన్నికైన నూతన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు కి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా కొలిశెట్టి రమణయ్య, చాట కొండు వెంకట నాగేశ్వరరావు, చీదర్ల వెంకటసుబ్బయ్య కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ కమిటీ నుండి అమ్మవారి శాల కమిటీకి ఎన్నుకోబడిన సభ్యులకు తులసి సుబ్బారావు సముద్రాల లక్ష్మీనరసింహారావు విశ్వనాథుల శ్రీరాములు జుటూరు సురేష్, వల్లం కొండు సత్యనారాయణ, తోటం శెట్టి సతీష్ కు సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, కొలిశెట్టి శివప్రసాద్ రావు, సగళా నాగరాజ, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య, యలకంటి సుబ్బరాయుడు, టీచర్ అంజన్ కుమార్, సముద్రాల లక్ష్మీనరసింహారావు,తులసి సుబ్బారావు,మరియు కమిటీ నంబర్లు తదుపరులు పాల్గొన్నారు.

## దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం

**అదిలాబాద్ :** పోడు భూముల వివాదం గురించి ముఖ్యమంత్రికి వివరించేందుకు హైదరాబాద్ వస్తున్న కుమ్రమ్ భీమ్ ఆసిఫాబాద్‌లోని దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం రేపుతోంది. రైతుల అరెస్టును బీఆర్ఎస్ ఖండించింది. ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. జోక్యంచేసుకున్న పోలీసులు ఆయన్ని కూడా అరెస్టు చేశారు. ఈ అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులు భగ్గుమంటున్నారు. శాంతియుతంగా చింతలమానేపల్లి మండలంలోని దిందా నుంచి పాదయాత్రగా వస్తున్న రైతులను అరెస్టు చేయడాన్ని తప్పుపట్టారు బీఆర్ఎస్‌నేతలు. 40 మంది రైతులను రేవంత్ రెడ్డి కలిస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రైతులను తరలిస్తున్న బస్‌ను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనకు బీఆర్ఎశ్ పార్టీ శ్రేణులు అండగా నిలబడ్డారు. కాగజ్నగర్ కోసిని గ్రామం ప్రాణహిత భవన్ వద్ద బస్సును అడ్డుకున్నారు.ఒక్కసారిగా ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ అనుచరులతో వచ్చి బస్‌ను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారని నేతలు ఆరోపిస్తున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com